నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 12 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# న్యాయ సమస్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

## జడ్జి చంద్రశేఖర్ రెడ్డి



లింగాల,మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తేర్నాంపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా పులివెందుల జడ్జి,మ్. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏమైనా భూమి తగాదాలున్న, ఆడపిల్లల పై ఏమైనా అఘాయిత్యాలు జరిగిన, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నా మాకు తెలియజేయండిఅని అన్నారు. అలాగే పల్లెలలో కక్షలు పెట్టుకోవద్దని ఒకరికొకరు ఐకమత్యంగా ఉండాలని ఆయన ప్రజలకు వివరించారు. కొంతమంది రైతులు ఆయనకు అర్జీల రూపంలో కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు కిషోర్, ప్రకాష్, ఎంపీడీవో లోకేష్, వీఆర్‌ఓ గంగాధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, టిడిపి కార్యకర్త శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సురేష్, పోలీస్ సిబ్బంది నూర్ భాషా, వారి సిబ్బంది చుట్టుపక్కల గ్రామా ప్రజలు పాల్గొన్నారు.




# పెనగలూరు ప్రభుత్వ భూములకు ఆయనే మొగుడా...!






రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట - వందల ఎకరాలు యజమానిగా ప్రైవేటు వ్యక్తులు
12 ఏళ్లుగా తప్పు సరిదిద్దుకుని అధికారులు - ఆయనకు ప్రభుత్వ భూమితో పెళ్లి ఎవరు చేసారో
-కట్నంగా వందల ఎకరాలు ఇచ్చింది ఎవరో - ఈ తంతంగానికి కారకులెవరో
నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఆ మండలం

ఎక్కడైనా మనుషులకు మొగుడు ఉండడం చూస్తూ ఉంటాం.కానీ ఆ మండలం లో ప్రభుత్వ భూములకు మొగుడు ఉన్నాడు.ఒక ఎకరాకో, రెండు ఎకరాలకో కాదు, ఏకంగా వందలాది ఎకరాలకు ఆయనే మొగుడు. ఇది ఏమి సరదాకి చెప్తున్న మాట కాదు సాక్షాత్తు రెవిన్యూ రికార్డులలో దర్శనమిస్తున్న తతంగం. మరి వందలాది ఎకరాలకు మొగుడుగా ఆన్లైన్లో దర్శనమిస్తున్న ఆయన ఎవరో, ఆయనకు ప్రభుత్వ భూమిని ఇచ్చి పెళ్లి చేసిన వారు ఎవరో, మరి అలా చేసినందుకు పెద్దలకు ఎంత దక్షణ వచ్చిందో లేక మనల్ని ఎవరు ఏమంటారులె అనే నిర్లక్ష్యమో తెలియదు కానీ రెవిన్యూ అధికారుల అలసత్వం ప్రజల వద్ద రెవిన్యూ శాఖ పరువు పోయేలా చేయడంతో పాటు నవ్వుల పాలు అయ్యేలా చేస్తుంది. వార్త 8లో

# గ్రామాల్లో కొలువు దీరిన బొజ్జా గణపయ్యలు



కలసపాడు, మేజర్ న్యూస్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా కలసపాడు మండలం లో ప్రజలు భక్తులు బొజ్జ గణపయ్య విగ్రహాల ను సుదూర ప్రాంతాల నుండి తమ నివాస గ్రామాల పొలిమేర లో నుండి విగ్రహాలను తెచ్చిమేళతాళములతో ఊరేగింపు గా ఆయా గ్రామాల్లోనికి ఆహ్వానించారు. బుధవారం 5వ రోజు ప్రత్యేక పూజలు జరిపి వినాయక స్వామి విగ్రహాలను కలసపాడు మండలం లోని కలసపాడు చింతలపల్లె మామిళ్లపల్లె , గ్రామం తో పాటు అన్ని గ్రామాల్లో విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామము నందు బొజ్జాగణపయ్య విగ్రహాలు నిలువబెట్టి స్వామివారి దీవెనలు పొందేందుకు ప్రజలు మహిళలు యువకులు పిల్లలు పాల్గొని పూజలు నిర్వహించ డంతో పాటు మేళ తాళములు డప్పువాయిద్యాల సందడిలో ప్రజలు భక్తులు స్వామి వారి దీవెనలు పొందాలని పలువురు, ఆకాంక్షింశారు. భక్తులు పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామ,మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వినాయకుని పూజ పురస్కారాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారి దీవెనలు ఆశీర్వాదాలు స్వీకరించారు. మండలంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు

# గంజాయి, మత్తు, మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు

## ఖాజీపేట సి.ఐ మోహన్



ఖాజీపేట మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఖాజీపేట లోని ఆదర్శ పాఠశాల నందు బుధవారం రోజున వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాలకొండయ్య సహకారంతో మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలలో మూడవ రోజు ఖాజీపేట మండలం ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులుకు గంజాయి, మత్తు, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖాజీపేట సీఐ మోహన్ డీఎంహెచ్ఓ రిటైర్డ్ గుణశేఖర్ స్టెప్పు సీఈవో గ్రేస్ నిర్మల పాల్గొన్నారు. ఖాజీపేట సీ.ఐ మోహన్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆ మత్తులో అమ్మాయిలు, మహిళలు, విద్యార్థులు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేస్తున్నారన్నారు. మత్తు పదార్థాలను సరఫరాచేసేవారు కానీ, వాటికి అలవాటు పడిన వారు కానీ అసాంఘిక అలవాట్లను ప్రేరేపించే వారుగా, కారకులుగా శిక్షార్హులే అన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్,డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్జె న్సస్ చట్టాలను తీసుకువచ్చిందన్నారు.. 5లో

# ముఖ్యమంత్రి అంటే చంద్రబాబులా ఉండాలి

## టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



చెన్నూరు మేజర్ న్యూస్ : విజయవాడను నిలకడ విజయవాడగా చేసి యుద్ధ ప్రాతిపదంలో పనులన్నీ చక్క బెట్టి 10 రోజుల తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటికి పోయారని ముఖ్యమంత్రి అంటే ఆలా ఉండాలని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నా రు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతున్నారని,వరద భాధితుల ప్రాణాలకు తన ప్రాణం అండగా వేస్తానని స్వయంగా వరద ప్రాంతాల్లోకి పోయి విషయం తెలుసుకుని వారికి రక్షణగా సహాయం అందిస్తూనే,మరో పక్క బుడమేరు గండ్లను పుడ్చిపించారన్నారు. అత్యవసర సర్వీసు అందుబాటులో తెచ్చి గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లలు, వృద్ధులకు మందులు అంచారని తెలిపారు.వరదలో చిక్కుకున్న ప్రతి భాదితులకు కోటి ఆహార ప్యాకెట్లు,90 లక్షలు వాటర్ బాటిల్లు,25 లక్షల పాలపాకెట్లు ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.పాడైపోయిన ఎలక్ట్రానిక్స్ పరికరాలు మిక్సీ, కుక్కర్,ఫ్యాన్, కూలర్,వాషింగ్ మిషన్,ఏసీ ఫ్రిడ్జ్,టీవీ,గ్యాస్ పోయి వాటిని వీలైనంతగా స్ప్రేర్ పార్ట్స్ సహా వీలైనంతగా ఉచితంగా రిపేరు చేసేవిదంగా తయారీ కంపెనీలతో ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు.ముఖ్యమంత్రి అక్కడే ఉండడం మూలంగా పూర్తి యంత్రాంగం కార్మికులు దగ్గర నుండి ఐఏఎస్ వరకు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు వచ్చి పనిచేయడం జరిగిందన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన మైదుకూరు డిఎస్పి



మైదుకూరు, మేజర్న్యూస్ : కడప జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 15 రోజులు పాటు జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల "వాల్ పోస్టర్" మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తమ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎక్కువగా యువత సరదాల కోసం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తమ డివిజన్ పరిధిలోని ఎక్కడైనా గాని మత్తు పదార్థాలు అమ్మిన మరియు సేవించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని అన్నారు. డివిజన్ పరిధిలో ఎవరైనా గానీ అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మిన మరియు తీసుకున్నా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం అందిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. చేయి చేయి కలిపి మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఆసం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాగ్దాదం శివశంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, హుస్సేన్ సాబ్‌లు పాల్గొన్నారు.

# కొత్త కొట్టాలులో వందలాది మందికి అన్నదానం



ముద్దనూరు మేజం న్యూస్: వినాయక చవితి సందర్భంగా ముద్దనూరు పట్టణంలోని కొత్తకోటలు వీధిలో, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప ఆధ్వర్యంలో వందలాదిమంది ప్రజలు, భక్తులకు ఉన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక కొత్త కొట్టాలు వీధిలో శ్రీ గురు యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇక్కడికి విచ్చేసిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు వరదారెడ్డి, డాక్టర్ చింత నవజ్యోత్ రెడ్డి లు ఇక్కడి శ్రీ వినాయక స్వామి విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రముఖులు శ్రీ విఘ్నేశ్వర స్వామి భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం జాబ్ పేరుతో ఘరానా మోసం !!

## సైబర్ కేటుగాళ్లు..! లైక్‌లు కొట్టమని లక్షలు కొట్టేశారు... !!



తొండూరు మేజర్న్యూస్ : పార్ట్ టైం జాబ్ పేరుతో మరో ఘరానా మోసం బయటపడింది. ఓ యువకుడి వద్ద నుండి లక్షలు కొట్టేశారు సైబర్ కేటుగాళ్లు. పంపిన లింకులకు లైక్ లు కొడితే చాలంటూ బురిడీ కొట్టించారు. భారీగా అదాయం వస్తుందంటూ మభ్యపెట్టి ఆఖరికి అతనికే కుచ్చుటోపీ పెట్టారు. మొదటి డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపి తర్వాత అతని జేబుకు చిల్లుపెట్టారు. పార్ట్ టైం జాబ్స్ కోసం వెతికే యువతే వీరి టార్గెర్...వారి మాయమాటలు నమ్మి వారి వలలో పడ్డారో ఇక అంతే సంగతులు జాబ్ సంగతి ఏమో కానీ పార్ట్ టైం జాబ్ పేరుతో మరో ఘరానా మోసం బయటపడింది. ఓ యువకుడి వద్ద నుండి లక్షలు కొట్టేశారు సైబర్ కేటుగాళ్లు. పంపిన లింకులకు లైక్ లు కొడితే చాలంటూ బురిడీ కొట్టించారు. భారీగా అదాయం వస్తుందంటూ మభ్యపెట్టి ఆఖరికి అతనికే కుచ్చుటోపీ పెట్టారు. మొదటి డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపి తర్వాత అతని జేబుకు చిల్లుపెట్టారు. పార్ట్ టైం జాబ్స్ కోసం వెతికే యువతే వీరి టార్గెర్%ా%వారి మాయమాటలు నమ్మి వారి వలలో పడ్డారో ఇక అంతే సంగతులు జాబ్ సంగతి ఏమో కానీ మీ అకౌంట్ ఖాళీ అవ్వటం మాత్రం ఖాయం. టెలిగ్రామ్ వాడుతున్న వారికీ ఈమధ్య పార్ట్ టైం జాబ్స్ అంటూ రకరకాల లింక్స్ వస్తున్నాయి. అందులో నిరుద్యోగ యువత లింక్స్ క్లిక్ చేసి ఇంకా మోసపోతున్నారు. తాజాగా కడప జిల్లా జిల్లా పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని మల్లెల గ్రామానికి చెందిన ఓ యువకుడు ఇలానే మోసపోయి ఏకంగా 85000 వేల రూపాయలు తగల పెట్టాడు. టెలిగ్రామ్ లో పార్ట్ టైం జాబ్ పేరుతొ వచ్చిన లింక్ ద్వారా సైబర్ నేరగాళ్ళను అప్రోచ్ అయ్యాడు. అప్పుడూ మొదలైంది మొదట వందల్లో ఆదాయం అంటూ నమ్మించిన ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### తరలిస్తున్న వ్యాను 90 బస్తాల బియ్యం స్వాధీనం

రాజుపాళెం,మేజర్న్యూస్: అక్రమంగా తరలిస్తున్న 90 బస్తాల రేషన్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నట్లు రాజుపాళెంఎస్ ఐ కె. వెంకటరమణ తెలిపారు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన చెరుకు చెర్ల వెంకటేష్ అనే వ్యక్తి గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా విక్రయించిన రేషన్ బియ్యాన్ని సేకరించి టాటా ఇంట్రా పికప్ వ్యాన్‌లో తరలిస్తుండగా కొర్రపాడు గ్రామం ఇంద్ర కాలనీ వద్ద స్వాధీనం చేసుకున్నామన్నారు బియ్యం ప్యాకెట్లతోపాటు వాటిని తరలిస్తున్న వ్యాన్ సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

### రాజదాని వరద బాధితుల ను ఆదుకుందాం సిపిఐ విరాళాల సేకరణ



కలసపాడు,మేజర్న్యూస్: విజయవాడ వరదబాధితులకు సహాయం చేయండని కష్టాల్లో ఉన్న వాళ్ళని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పిలుపులో భాగంగా కలసపాడు సిపిఐ మండల సమితి నాయకులు దుకాణాల దగ్గర గవర్నమెంట్ ఆఫీసుల దగ్గర విరాళాలు సేకరించడం జరిగినది. ఇందులో కలసపాడు సిపిఐ మండల సెక్రెటరీ గుడిమే సునీల్ కుమార్ సహాయ సెక్రటరీ నారాయణ.డిహెచ్పిఎస్ నాయకులు ఎస్ చిన్నప్ప ఇన్సాఫ్ కమిటీ అహమద్ భాష తదితరులు పాల్గొనడం జరిగినది.ప్రతి బాధిత కుటుంబాలకు చేతనైన సహాయం అందించాలని లక్ష్యంతో ముందుకు వచ్చి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్, సహాయ కార్యదర్శి నారాయణ, డీహెచ్‌పీయస్ నాయకులు చిన్నప్ప, ఇన్సాప్ కమిటీ అహమద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు చేయూతను అందిద్దాం

## రాష్ట్ర నూరు భషా సంఘం అధ్యక్షుడు ఓతురు రసూల్



పులివెందుల, మేజర్న్యూస్ ఆకస్మిక వరదల వల్ల నిరాశ్రయులైన విజయవాడ వరద బాధితులకు చేయూతను అందిద్దామని వైయస్సార్సీపి రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు రసూల్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్.రసూల్ ఆధ్వర్యంలో విజయవాడలోని వరద బాధితులైన సింగ్ నగర్ జగనన్న కాలనీలో సుమారు 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయుటకు పులివెందులలోని డిమార్ట్ లో సరుకులు నూర్ భాషా సంఘం సభ్యులు కార్యకర్తలతో కలిసి కొనుగోలు చేయడం జరుగుతుందని, వాటిన తీసుకువెళ్లి వరద బాధితులకు నూర్ భాషా సంఘం తరఫున సహాయ సహకారాలు అందించే చర్యలు చేపట్టబోతున్నామని తెలియజేశారు.

# నిమజ్జనానికి తరలిన గణనాథుడు

### రూ60,000 వేలు పలికిన లడ్డు ధర



రాజుపాళెం, మేజర్న్యూస్: వాడవాడల కొలువైన గణనాథుడు ఐదు రోజులు పాటు పూజలు అందుకుని బుధవారం అత్యంత వైభవంగా నిమజ్జనానికి తరలించారు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద అనే తేడాలేకుండా గణేష్ నిమజ్జన ఉత్సవంలో పాలు పంచుకున్నారు యువకుల కేరింతల నడుమ నిమజ్జనోత్సవం సాగింది పెద్ద ఎతున మహిళలు ప్రజలు ఈ ఉత్సవంలో పాలుపంచుకున్నారు వెంగళాయపల్లె గ్రామంలో వినాయకుని వద్ద ఉంచిన లడ్డును వేలంపాట నిర్వహించారు ఆ గ్రామానికి చెందిన ఉప్పులూరు కృష్ణారెడ్డి రూ 60,000 వేలు అధిక ధరకు పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. అలాగే వినాయక విగ్రహానికి రూ 45,500 వేలు అందించారు. అదే గ్రామానికి చెందిన ఉప్పులూరు రామచంద్రారెడ్డి రూ 7,000వేలతో వేలం పాటలో సిల్వర్ కాయిన్ దక్కించుకున్నారు. ఉప్పులూరు రామిరెడ్డి రెండవ సిల్వర్ కాయిన్ రూ 8,000 వేల తో దక్కించుకున్నారు ఉమ్మడి సంజీవరెడ్డి మూడవ సిల్వర్ కాయిన్ రూ11,100 వేలతో వేలం పాటలో అందుకున్నారు స్వామివారి వద్ద ఉంచిన కలశం చెంబును ఎస్ పి సాయి రూ 10,600 వేలతో అత్యధికంగా పాట పాడారు. ఇంకా గ్రామాల్లో కొలువైన వినాయకుడు వద్ద ఉంచిన లడ్డు ఇతర వస్తువులను వేలంపాట నిర్వహించారు స్వామివారి లడ్డు వస్తువులను వేలం పాటలో దక్కించుకున్న భక్తులను ఘనంగా సన్మానించారు పుణ్యక్షేత్రమైన వెల్లాల, కూలూరు,వెలవలి గ్రామాల సమీపంలో కుందూనదిపై నిర్మించిన వంతెనల వద్ద నుండి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినాయక విగ్రహాల ఏర్పాటు దగ్గర నుండి నిమజ్జనం వరకు రెవెన్యూ, పోలీస్, విద్యుత్, గ్రామ పంచాయతి శాఖ యంత్రాంగం బాగా పని చేశారు. నిమజ్జనం జరిగేకుందూనది ప్రదేశంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రాజుపాళెంఎస్ ఐ కె. వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

# ఇసుకతో ఇక్కట్లు

## కట్టడాలకు అడ్డుకట్టుగా మారిన ఇసుక



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఇసుకే బంగారమాయనని గృహ నిర్మాణదారులు ఇసుక లేక ఒకవైపు ఇక్కట్లు పడుతుంటే మరోవైపు ఇదే అదునుగా దళారులు రెచ్చిపోతూ ముందుగా ఇసుకను స్టాక్ చేసుకున్న వారికి మాత్రం ఇసుక కాసుల వర్షం కురిపిస్తుంది అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో అధికారులు మాత్రం విఫలమయ్యారు అనే చెప్పుకోవచ్చు ఇసుక 3,500కి దొరికే ఇసుక5000 నుండి 8000 వరకు రేటు పలుకుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టి త్వరగా ఇసుకను గృహ నిర్మాణదారులకు అందించి దళారుల నిలువ దోపిడీకి అడ్డుకట్టలు వేయాలని గృహ నిర్మాణదారులు విశ్లేషకులు భావిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించి ఇసుక అందిస్తుందో గృహ నిర్మాణదారులకు ఇసుక అందించి దళారుల నిలువుతోపిడి అరకడుతుందో కాలయాపన చేసి ఇసుక గృహ నిర్మాణదారులకు అందించకుండా పరోక్షంగా ఇసుక దళారులను ప్రోత్సహిస్తుందో ప్రోత్సహిస్తుందో వేచి చూడాల్సిందే.

# రోడ్లు వేసి ప్రమాదాలు అరికట్టండి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: వర్షం కురిస్తే వాగులుగా మారుతున్న రోడ్లు ప్రయాణికులకు తప్పని తిప్పలు ఓబులవారిపల్లె మేజర్ న్యూస్: కడప చెన్నై ప్రధాన రహదారిపై రోడ్లు కొద్దిపాటి వర్షానికి గుంతల మయంగా ఉన్న హైవే రోడ్లపై నీటి నిలువలు గుంతలు ఏర్పడి వాగులను తలపించే విధంగా రోడ్లు మారుతున్నాయి భారీ వాహన దారులకు అంత ప్రమాదం ఇబ్బంది కలిగించకపోయిన ద్విచక్ర వాహనదారులకు టాటా మ్యాజిక్ ఆటోలకు రోడ్డుపైన ప్రయాణం కత్తి మీద సాముల మారింది అనడంలో అతిశయోక్తి లేదు ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి రోడ్లను వేసి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు

# దేశ రాజకీయాల్లో పేరు గడించిన నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కొత్తవారిపల్లి సర్పంచ్ పి.మహేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగాయి. కొత్త వారిపల్లి పంచాయతీ కాశీ రావుపేట వద్ద వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్‌కటింగ్ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు సర్పంచ్ మహేష్ బాబు కేక్ తినిపించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపీ మిథున్ రెడ్డి రాజకీయ జీవితం మరింత బాగుండాలని, ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డి మూడు పర్యాయాలు రాజకీయ ఉద్దండలను ఓడించి దేశస్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డిరాణి, వార్డు మెంబర్లు సురేష్, మాజీ ఉప సర్పంచ్ బలరాం నాయుడు, జయరాం, కృష్ణమూర్తి, శివ, వాటర్ షెడ్ సెక్రటరీ రామ్మూర్తి, నరసింహులు, భద్ర, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం అనంతం పల్లి కాంప్లెక్స్ కు సంబంధించినటువంటి ఆర్. ఉప్పరపల్లి లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శీపాల. ఉమామహేశ్వర్‌కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం జరిగింది. ఈ సందర్భంగా అనంతంపల్లి కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయులు అందరూ కూడా అతన్ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజు నాగ తిరుమలరావు ఉమామహేశ్వర్ విద్యారంగంలో చేసిన కృషి గురించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా అనంతంపల్లి కాంప్లెక్స్ చైర్మన్ జయ లక్ష్మి, జాయింట్ సెక్రెటరీ సి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ ఉమా మహేశ్వర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అర్హులని, రాబోయే కాలంలో రాష్ట్ర స్థాయి అవార్డుకు అందు కోవాలని ప్రశంసించడం జరిగింది. కార్య క్రమంలో కాంప్లెక్స్‌లోని ఉపాధ్యాయులు సిఆర్ఎంటిలు పాల్గొనడం జరిగింది.

# వినాయకుని లడ్డూ ధర లక్ష 40 వేలు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట సాయినగర్‌లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డు 1,40,000లు పలికింది. బుధవారం వినాయకుని లడ్డును వేలం వేయగా సాయినగర్ౕు చెందిన పోలి లక్ష్మీకర్ రెడ్డి ర1,40,000లుకు స్వామివారి లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. లక్ష్మీకర్ రెడ్డి గత ఏడాది 72 వేలకు స్వామివారి లడ్డును కైవసం చేసుకోవడం జరిగింది. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనాలను కూడా వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. తదుపరి మధ్యాహ్నం నుండి మేళ తాళాలతో వినాయక ప్రతిమను ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. భక్తులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి వెళ్లారు.

# సామాజిక విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది విధుల్లోనూ కొలతల్లోనూ పూర్తిస్థాయిలో అవకతవకలు అక్రమాలకు పాల్పడ్డారని పద్ధతులు మార్చుకోకుంటే టిఏ సిబ్బందికి ఎఫ్ఎలకు పూర్తిస్థాయిలో చర్యలు ఉంటాయని ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పరపల్లి, కుక్కలదొడ్డి, బుడుగుంట పల్లి, బొజ్జ వారిపల్లి గ్రామాలలో ఉపాధ్యామి పనులలో పూర్తిస్థాయిలో కొల మానాలు టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఎన్నో అవక తవకలు జరిగాయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఏపీడి సిబ్బందిని హెచ్చరించారు. ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఉపాధి హామీ పనులలో చాలావరకు అక్రమాలు జరిగాయని వారిపై తప్పక విచారణ జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నిధులు రికవరీ అక్రమాలను వెలుగులోకి తెచ్చి వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, ఏపీవో ఉమామహేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, ఆనాల కవితా చెంగల్ రెడ్డి, పలువురు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగులో ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- వృద్ధులకు, చిన్నారులకు నిత్యావసరాలు,స్వీట్లు పంపిణి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.బుధవారం వైసీపి మహిళా నాయకురాలు దేవిరెడ్డి పద్మజా రెడ్డి,నాయకులు దేవిరెడ్డి అమరనాథ్ రెడ్డి,అజయ్,సందీప్ చేతుల మీదుగా వెలుగు వృద్ధాశ్రమంలోని 60 మంది వృద్ధులకు,ప్రత్యేక పాఠశాలలోని 130 చిన్నారులకు నిత్యావసర సరుకులు,కాస్మోటిక్స్,బుక్స్,చాక్లెట్లను అందజేశారు.వెలుగు పిన్సిపాల్ లీనా కుమారి వెలుగు సంస్థలోని వృద్ధాశ్రమం ప్రత్యేక పాఠశాల కార్యకలాపాల గురించి వివరించారు. ఎంపీ జన్మదిన వేడుకలు వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,దేవ రెడ్డి పద్మజా రెడ్డి,అమరనాథ రెడ్డి,అజయ్, సందీప్ కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. వృద్దులకు నిత్యావసర సరుకులు,చిన్నారులకు బిస్కెట్లు,నోట్ బుక్స్ పంచిపెట్టారు.అలాగే అందరు కలసి మిథున్ రెడ్డికి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా దేవిరెడ్డి పద్మజ మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే మిథున్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. అనంతరం వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, సంస్థకు నిత్యావసరాలు అందజేసిన దాతలకు మొమెంటోలను అంద జేసి శాలువలతో సత్కరించారు. కార్యక్రమలో ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

# ప్రజల మనసు గెలిచిన నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డి

**- వైకాపా సీనియర్ నాయకులు ఎస్.ఏ.కరీముల్లా**



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం 14వ వార్డు వైకాపా కార్యాలయంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేయడంతోపాటు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా మరియు 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానా అజ్మీల సంయుక్త ఆధ్వర్యంలో ఎంపీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడంతో కేక్ కట్ చేసి స్థానిక అభిమానులు,కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్బంగా ఎస్.ఏ. కరీముల్లా మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డికి సంపూర్ణ ఆయురారోగ్యాలతోపాటు ఉజ్వల భవిష్యత్తును భగవంతుడు ప్రసాదించాలని వేడుకొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అలంకరిచే విధంగా శ్రీవారి ఆశీస్సులు అందించడంతోపాటు, మరెన్నో పుట్టినరోజు వేడుకలను చేసుకోవాలని ఆకాంక్షించారు. యువ నాయకుడిగా, ప్రజల హృదయాలు గెలిచిన ఎంపీగా తండ్రికి మించిన తనయుడుగా మిథున్ రెడ్డి చెరగని ముద్ర వేసుకొన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,కౌన్సిలర్ షేక్ షబానా మాజీ రాష్ట్ర డైరెక్టర్ రవిచంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్ హస్మత్ జాన్, యర్రంరెడ్డి, రమాదేవి,తాజ్ బాషా,సుమియా,రఫీ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీరల పంపిణీ చేసిన సాయి కిషోర్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి కిషోర్ రెడ్డి వైసీపీ యువ నాయకులు తల్లెం కుమార్ రెడ్డి బోనాసి వెంకటసుబ్బయ్య పాపిరెడ్డి పల్లె అన్నదాన ఆశ్రమంలో వృద్ధులకు వితంతువులకు చీరల పంపిణీ చేసే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట ప్రాంతా ప్రజల అభివృద్ధికి కోసం పరితపించే నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుక సందర్భంగా అభాగ్యులకు వస్త్రాలు పంపిణీ చేయడం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం అన్నారు వైయస్ కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఇటువంటి ధర్మ కార్యక్రమాల్లో పాలు పంపులు పొందడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు సంఘం అధ్యక్షులు పోలిపాపిరెడ్డి వైయస్ఆర్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జరుగు నారాయణరెడ్డి శ్రీనివాసులు సుబ్బరాయుడు ఎంపీటీసీ గిరినాయుడు వెంకటసుబ్బయ్య శ్రీనివాసులు సుబ్బరాయుడు గంగాధర్ పాల్గొన్నారు

## వెబ్ డెవలప్మెంట్ టెక్నాలజీపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలి



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు బుధవారం ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెల్ వారి సహకారంతో వాల్మీకిపురంలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (ఏపిఎస్ డబ్ల్యూఆర్) బాలికల పాఠశాల నందు డిజైనింగ్ ది డిజిటల్ వరల్డ్ : ఆన్ ఇంట్రడక్షన్ టు వెబ్ డెవలప్మెంటుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యకమంలో బాలికల పాఠశాలలోని 8,9 మరియు 10వ తరగతి విద్యార్థులకు వెబ్ డెవలప్మెంటులో శిక్షణతో పాటు దాని ఉపయోగాల గురుంచి వివరించారు.ఈ కార్యకమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం అధ్యాపకులు ఎ.కృష్ణవేణి, బి.భాస్కర్ మరియు బి.విద్యాశ్రీలు విద్యార్థులకు శిక్షణను అందించారు.ఈ సందర్భంగా ఎ.కృష్ణవేణి మాట్లాడుతూ వెబ్ డెవలప్మెంట్ టెక్నాలజీల ప్రయాణం ఇంటర్నెట్ ప్రారంభ రోజులలో సాధారణ హెచ్.టి.ఎం.ఎల్ పేజీలతో ప్రారంభమైంది. కాలక్రమేణా, పురోగతి స్టైలింగ్ కోసం సి.ఎస్.ఎస్ ఇంటరాక్టివిటీ కోసం జావాస్క్రిప్ట్ను చేర్చడానికి దారితీసింది.ఈ పరిణామం స్టాటిక్ వెబ్సైట్లను డైనమిక్ ప్రతిస్పందించే ప్లాట్ఫారమ్లుగా మార్చింది,ఈ రోజు మనం కలిగి ఉన్న సంక్లిష్టమైన ఫీచర్-రిచ్ వెబ్ అప్లికేషన్లకు వేదికను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అసలు ఇంటర్నెట్ ద్వారా మనం చేసే ప్రతి పని కూడా వెబ్ పేజీ మీద ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలని,వాటిని తయారు చేయడానికి వెబ్ డెవలప్మెంట్ టూల్స్ నేర్చుకోవాలన్నారు.అనంతరం భాస్కర్ మాట్లాడుతూ వెబ్ డెవలప్మెంట్ కు మూలం (హెచ్.టి.ఎం.ఎల్) అని ఇందులోని టాగ్స్ మనకు పేజీ డిజైనుకు వాడతారని, ప్రతి పేజీని టాగ్స్ చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులు తమ స్కూల్ దశలోనే వీటిపై అవగహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులకు డిజిటల్ స్క్రీన్ లో వెబ్ పేజీ డెవలప్మెంట్ చేసే విధానాన్ని విద్యార్థులకు చూపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బి.టెక్ విద్యార్థి సమన్వయకర్తలు టి.చైతన్య,డి.దినేష్ కుమార్ రెడ్డి,టి.గోకుల్ కృష్ణ,ఓ.తరుణ్,బి.హారిక,ఎస్.గౌతమీ,ఎ.కుశల కె.మల్లికలు పాల్గొన్నారు.

# వృత్తిపని వారిలో అవగాహన పెంచండి : కలెక్టర్ శ్రీధర్



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్ల నిమిత్తం చేతి వృత్తి వారిలో అవగా హన పెంచాలని కలెక్టరు శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధ వారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులు, సభ్యులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం విశ్వ కర్మ యోజన పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 2023 సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ను సరైన రీతిలో అర్హులందరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ శిక్షణ పొందిన వారికి రూ.15 వేలు విలువగల టూల్ కిట్, స్టైఫండ్, లక్ష రూపాయల ఋణ సౌకర్యంతో పాటు అధునాతన పనిముట్లు అందజేస్తారన్నారు. వాటిని ఎలా ఉపయోగించి తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవాలన్నది శిక్షణలో తెలియ జేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం జారీ చేయు ధృవ పత్రము మరియు గుర్తింపు కార్డు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రతి ఎంపీడీఓ చేతివృత్తుల అసోసియేషన్లతో మాట్లాడి ఆ వృత్తు ల వారిని రిజిస్టర్ అయ్యేలా అవగాహన పెంచా లన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, డిపిఓ ధనలక్ష్మి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, జిఎస్డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, మున్సి పల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లిలో వినాయక నిమజ్జనం

### క్రేన్ సహాయంతో నిమర్జనం చేసిన గణేష్ యూత్



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు, ఐదు రోజుల తర్వాత మండల కేంద్రంలోని ఐటిఐ నందు శ్రీనివాస కాలనీ,క్రాస్ రోడ్డు లోని హరిత సర్కిల్ నందు, సిద్దారెడ్డిగారిపల్లి వినాయక విగ్రహాలను బుధవారం ఉదయం, మధ్యాహ్నం అన్నదానం తర్వాత పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ పాల్గొని భారీ ఎత్తున బాణా సంచులు పేలుస్తూ రంగులు సల్లుకుంటు కోలాటాలు, నృత్యాలు,ప్రత్యేక మైన వాయిద్యాలతో, కొందరు ప్రత్యేక వేషధారణలో వినాయకుడిని పురవీధుల్లో మేరవన చేస్తూ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న చిన్నేరు ప్రాజెక్టు నందు భక్తి శ్రద్ధలతో నిమజ్జ నం చేశారు, ముఖ్యంగా తంబల్లపల్లి మండల కేంద్రంలో ని గణేష్ యూత్ వినాయక ఉత్సవ కమిటీ వాళ్ళు క్రేన్ సహాయం తో ఎప్పుడు లేనివిధంగా మెయిన్ రోడ్డుపై వినాయకుడి ని మేరవన చూస్తూ నిమర్జనం చేశారు, డిజే సౌండ్ సిస్టమ్ తో భక్తి శ్రద్ధలతో కోలాటాలు, చెక్కబజానాలు తో ఐటిఐ దగ్గర వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలచడం విశేషం.

## గణేష్ లడ్డూను లక్షా 30 వేలకు దక్కించుకున్న దుగ్గినేని



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మండలం చవనవారి పల్లి పంచాయితీ వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా బుధవారం కంభాలవారిపల్లి గ్రామంలో 30 కేజీ ల గణనాథుని లడ్డు ను లక్ష ముప్పై వేల రూపాయలకు దుగ్గినేని నారాయణ నాయుడు వేలం పాటలో దక్కించుకొని భక్తిశ్రద్ధలతో గ్రామంలో భక్తులకు పంచిపెట్టారు. లడ్డు వేలంపాటలో వచ్చిన మొత్తాన్ని గ్రామ పెద్దలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి కైంకర్యానికి ఉపయోగించనునట్లు తెలిపారు. కాగా అనంతరం స్వామివారిని బాణాసంచా కాలుస్తూ, బాజా భజంత్రీలు డప్పు వాయిద్యాల మధ్య కోలాహలంగా స్వామివారి నిమజ్జన కార్యక్రమం అత్యంత కోలాహలంగా జరిగింది. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద చేశారు.

## వరద బాధితులకు 8 టన్నులు టమోటాలు వితరణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి టమోటా మండి యజమానులు కొందరు గొప్ప మనసును చాటుకున్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం బుధవారం 8 టన్నుల టమోటా లను ప్రత్యేక వాహనం ద్వారా ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధ్యక్షతన పంపడం జరిగింది. టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్, టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య, టి.వి.ఎస్ బాబు,హెచ్ కేజీఎన్ ఖాజా, కేఎస్ఎం ఖాసీం మరికొంత మంది ఎమ్మెల్యే అభిమానులు 8 టన్నుల టమోటాలను బాధితుల అవసరార్థం చేరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల దాటికి సంభవించిన వరదలు కారణంగా విజయవాడ, కృష్ణానది పరివాహ ప్రాంతాలు జలమయం కావడం దురదృష్టకరమన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రులు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమం కావడం గొప్ప విషయమన్నారు. వారి స్ఫూర్తితో, ఎమ్మెల్యే జహా సూచనలతో తమవంతు సహకారంగా 8 టన్నులు టమోటాలని అందించడం ఆనందంగా ఉందన్నారు. వరద బాధితులకు అండగా నిలవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు.

## యూజీసీ ఆధ్వర్యంలో ఆన్లైనులో స్వచ్ఛతా పఖ్వాడా



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు క్లీన్ క్యాంపస్లు మరియు నగరాలపై న్యూఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వారు ఆన్లైన్ ద్వారా ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యూజిసి చైర్మన్ ప్రొఫెసర్ ఎం.జగదీష్ కుమార్ ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛతా పఖ్వాడా కార్య క్రమంలో భాగంగా మన కళాశాలలు మన పరిసరాలు పరిశుభ్రంగా ఈ సందేశాన్ని విస్తరించడానికి సోషల్ మీడియాను ఉపయోగించడం గురించి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా ప్రతి ఒక్కరికి తెలియజేశారు. టాయి లెట్లు, బాత్రూంలు, మెట్లు కారిడార్లను శుభ్రం చేయడానికి ప్రత్యేక డ్రైవ్లు ఏర్పాటుచేయాలని, పేపర్ వ్యర్థాలు,ప్లాస్టిక్ వ్యర్థాలు ఈ-వేస్ట్ బ్యానర్లను వేరుచేసి సురక్షితంగా పారవేసేందుకు తగుజాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులు. అధ్యాపకులు వీటిపై దృష్టి సారించాలన్నారు.

## ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడండి

### ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కి వినతి పత్రం అందించిన వెంకటరామిరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడపలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్టిసి వారిని టిడిపి పులివెందుల పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారితో ఉప్పల విషయాలను చర్చిస్తూ కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ నుండి బయలుదేరు బస్సులు కడప మరియు కదిరి వెళ్ళు బస్సులు అవి టౌన్ లో ప్రయాణించేటప్పుడు ప్రయాణం చేసేటప్పుడు ఒక రూట్ లో ప్రయాణించకుండా ఇష్టానుసారము ప్రయాణించడం వలన కడప కదిరికి పోవు ప్రయాణికులకు చాలా ఇబ్బంది కరంగా ఉన్నది పొద్దుటూరు వెళ్ళు బస్సులు పులివెందుల టౌన్ లోకి వచ్చి తిరిగి కొత్త బస్టాండ్ మీదుగా ప్రొద్దుటూరు కొత్త బస్టాండ్ మీదుగా ప్రొద్దుటూరుకి పోవుచున్నవి కానీ అవి గాని సక్రమమైన పద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా పోవుచున్నవి కావున ఈడీ పులివెందుల డిపో మేనేజర్ కి బస్సులుకి పులివెందుల డిపో మేనేజర్ కి తగు సూచనలు ఇచ్చి సక్రమమైన పద్ధతిలో నడుపుటకు అవసరమైన సూచనలు చేయవలసిందిగా కోరడమైనది పులివెందుల టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, పులివెందుల డిపో కార్మిక పరిషత్తు అసోసి యేషన్. బాలగంగారెడ్డి,చంద్రశేఖర్, లచ్చన్న, మల్లేష్ రెడ్డి, జయ రాములు, లక్ష్మీనారాయణ, లాయర్ ప్రతాపరెడ్డి కడప వారు కలవడం జరిగింది.

## స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండలసమితి



యర్రగుంట్ల మెజార్‌న్యూస్ : పట్టణంలోని జీవనజ్యోతి స్కూల్ యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎర్రగుంట్ల మండల సమితి డిమాండ్ చేసింది. నైపుణ్యం లేని డ్రైవర్లను తక్కువ జీతాలకు పెట్టుకోవడం ద్వారా విద్యార్థుల ప్రాణా లను పణంగా పెట్టి తమ లాభాలు ఆర్జిం చడమే దేయంగా స్కూలు యాజమాన్యం ప్రవర్తించడం సరికాదని విమర్శించారు. 10వ తారీఖు ఉదయం ముద్దనూరు రోడ్డులోని కదిరి వారి పల్లె క్రాస్ దగ్గర ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఆ వ్యక్తి తీవ్ర గాయాలు పాలు కావడం జరిగింది, కాబట్టి స్కూలు యాజమాన్యం గాయపడిన వ్యక్తికి నష్టపరిహారం చెల్లించడంతోపాటు నైపుణ్యం గల డ్రైవర్లను ఉంచుకోవాలని అప్పుడే విద్యార్థులకు ప్రాణాలకు భద్రత ఉంటుందని తెలిపారు. అలాగే స్కూల్ బస్సులో సెట్టింగ్ కెపాసిటీ మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారు, ఇలాగే గతంలో ఒక సారి యాక్సిడెంట్ జరిగింది అయినా కానీ విద్యాశాఖఅధికారులు పోలీస్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం, ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున సిపిఐ,ఏఐవైఎఫ్ సంఘాలతో ఆందోళనలకు దిగుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి శరత్ కుమార్. మండల కార్యదర్శి లీలా కృష్ణ. రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



లింగాల. మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో 11-09-2024 వ తేదీన బుధవారం వై యస్ ఆర్ జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డాక్టర్. ఎ. ఉమా మహేశ్వర కుమార్ వెలి దండ్ల ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వ్యాధి నిరోధక టీకాలను, రికార్డులను పరి శీలించి ఆరోగ్య కార్యకర్త కే. నాగజ్యోతికి తగు సూచనలు , సలహాలు చేశారు. అలాగే లింగాల పీహెచ్ ను సందర్శించి అక్కడి టీకా నిల్వ కేంద్రాన్ని పరిశీలించారు. తర్వాత వైద్యాధికారి డా..సి. కళ్యాణ్ దినకర్, క్షేత్ర స్థాయిలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ డిప్యూటీ డీమ్ హెచ్ఓ డా..మొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్, నరేష్, పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు, మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు అలవాటుట పడిన విద్యార్థులు , యువకులు చదువును నిర్లక్ష్యం చేస్తూ విద్యను కోల్పోతూన్నారన్నారు. విద్యార్థులు, యువకులు ఎటువంటి డ్రగ్స్, మత్తు,మాదకద్రవ్యాలకు అలవాటు పడి అనరోగ్యపరమైన సమస్యలకు లోన్ అవుతారన్నారు.. సాయి గ్రేస్ నిర్మలా మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలవ్వకుండా మంచు నడవడిక, నైతిక విలువలు పెంపొందించుకుని మంచి పౌరులుగా ఎదగాలని యువతకు, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయనరసింహ, జూటూరు విజయ్ కుమార్,శివశంకర్, గంజికుంట నాగరాజు, ప్రేమ్ కుమార్ అశోక్ పాపనా రాజశేఖర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణనాథుల నిమజ్జనం



చెన్నూరు మేజర్‌న్యూస్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసి ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను బుధవారం సాయంత్రం నిమజ్జనం చేశారు.కడప పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన మండపా లలో కొలువుదీరిన గణనాథులకు ఐదు రోజులు విశేష పూజలు చేశారు. అనం తరం ఆయా మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం లడ్డూ వేలం పాటలు నిర్వహించి కోలాహలంగా బ్యాండు వాయిద్యాలతో డాన్స్ లు చేస్తూ ఊరేగింపుగా గణనాథులను నిమజ్జనానికి తరలించారు.సాయంత్రం నుంచి రాత్రి వరకు చెన్నూరు సమీపంలోని బ్రిడ్జి పై నుంచి పెన్నా నదిలో వినాయక విగ్రహాలను క్రేన్ సహాయంతో నిమజ్జనం చేశారు.చెన్నూరు సీఐ పురుషోత్తం రాజు అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.నిమజ్జన కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు పర్యవేక్షించారు.చెన్నూరు ప్రాథమిక కేంద్రం వైద్యులు డాక్టర్ చేన్నారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## గర్భవతులు బాలింతలు పౌష్టికాహారము తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ షంషాద్ బేగం



కమలాపురం మేజర్ న్యూస్ : గర్భవతులు బాలింతలు చిన్నారులు అంగ న్వాడీలు అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షంషాద్ బేగం తెలిపారు. బుధవారం కమలాపురం సెక్టార్ లోని 7 వార్డు అంగన్వాడి కేంద్రంలో 1 వార్డు సచివాలయం కు సంబంధించిన అంగన్వాడీ వర్కర్లు పోషకాహార మాస్తోత్సవం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, తదితర వాటితో లోగో చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నా రులలో రక్తహీనతను నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు తీసుకొని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాల న్నారు. అలాగే ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లు, చిక్కిళ్ళు తదితర వాటిలో అధిక పోషకాలు ఉంటాయన్నారు. ఇవన్నీ తక్కువ ఖర్చుతో వచ్చే పదార్థాలేనని, వాటిని అధికముగా తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యముగా ఉండాలంటే పోషకాలున్న పదార్థాలను అధికముగా తీసుకోవాలని అన్నారు. అప్పుడే పిల్లలకు పాలు కూడా సమృద్ధిగా అందుతాయన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యము అన్న రీతిలో ప్రభుత్వం పౌష్టికాహారం పంపిణీ చేస్తుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు మురుపాలు తాపించాలన్నారు, బిడ్డకు ఆరు మాసాలు వచ్చే వరకు పాలు తాపించాలని, ఆపై పోషకాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి, లక్ష్మీదేవి ,కిరణ్ కుమారి ,గౌసియా, ఎలిజిబెత్ రాణి ,వైష్ణవి కృష్ణవేణి, గర్భవతులు, బాలింతలు, తల్లులు ,చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో ఐదో రోజు గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. గత ఐదు రోజుల నుండి గణేష్ విగ్రహాల వద్ద కమిటీ సభ్యులు సాంప్రదాయ ప్రకారం పూజా కార ్యక్రమాలు నిర్వహించారు. టపాసులు, తప్పెట్లు, డీజేలతో ఊరేగింపు కార్యక్ర మం మార్మోగింది. ఊరేగింపు కార్యక్ర మంలో యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బలిజ కోట వీధిలో లడ్డు వేలంపాటలో 49 వేల రూపాయలతో చెన్ను వెంకటరమణ లడ్డూను సొంతం చేసుకోవడం జరిగింది. నిమజ్జనం సందర్భంగా పెద్ద మలకత్తువ వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి మరియు మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ లైటింగ్ ఏర్పాట్లను చేశారు. పట్టణంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా సిఐ మరియు ఎస్ఐ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యుత్ , రెవెన్యూ, హెల్త్, పంచాయతీ సిబ్బంది మరియు తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త



ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో పత్తి పంటను కడప వ్యవసాయ పరిశోధన ఆగ్రానమీ శాస్త్రవేత్త భాగవతప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో గులాబీ రంగు పురుగు గురించి రైతులకు అవగాహనను కల్పించారు. వీటి నివారణకు ముందు జాగ్రత్తగా ఒక ఎకరం పొలంలో ఐదు చొప్పున లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు వివరించారు. అలాగే పురుగు ఉధృతిని గమనించినప్పుడు తయోడి కార్బ్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. క్వినాల్ పాస్ రెండు ఎంఎల్ ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు ఈ గులాబీ రంగు పురుగు నివారణకై అనేక సలహాలు, సూచనలను వ్యవసాయ శాస్త్రవేత్త ఇక్కడి రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకటసుబ్బయ్య, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి నాగభూషణ్ రెడ్డి, ముద్దనూరు వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి లు పాల్గొని రైతులకు సలహాలు, సూచనలను అందడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.

# కేసి ఆయకట్టులో బెంగాలీ నాటు

### పొట్టకూటి కోసం ఆ ప్రాంతం నుంచి కూలీల రాక
### ఎకరాకు రూ. 4500 దాకా చెల్లిస్తున్న రైతులు
### స్థానికంగా కూలీల కొరతను అధిగమిస్తున్నాం : అన్నదాతలు

చెన్నూరు మేజర్‌న్యూస్ : కేసి ఆయకట్టు బెంగాలీ నాటుతో మురిసిపోతోంది.అక్కడి నుంచి వచ్చిన కూలీలతో పొలాల్లో సందడి వాతావరణం ఉంటోంది. నాటు వేస్తున్నప్పుడు వారి పాటలతో పరవశించి పోతోంది. పొట్టకూటి కోసం వేలాది కిలోమీటర్ల దూరం వలస వచ్చిన కూలీలు.ప్రాంతం,భాష, సంస్కృతితో నిమిత్తం లేకుండా ప్రజలతో మమేకం అవుతున్నారు. మండలంలోని కేసి కాలువ పరిధిలో ఉన్న పలు గ్రామాలకు దాదాపు 90 మందికిపైగా పశ్చిమబెంగాల్‌కు చెందిన కూలీలు వలస వచ్చారు. వీరు చెన్నూరు,శివాలపల్లి, చిన్నమాచుపల్లి గ్రామాలకు చెందిన రైతుల భూముల్లో వరినాట్లు వేస్తున్నారు. బెంగాలీల రాకతో ఈ ప్రాంతంలో రైతులు కూలీల కొరతను కొంతమేర అధిగమిస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ కూలీలకు అయ్యే ఖర్చు కంటే బెంగాల్ కూలీల వరినాట్ల ఖర్చు చాలా తక్కువగా ఉంటోందని రైతులు చెపుతున్నారు.ఇక్కడ కూలీలు ఒక్క ఎకరం వరినాటుకు రూ.5 వేలకు పైగా కూలీ డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా వరినారు పీకే నారు కట్టలను మోసేందుకు ప్రత్యేకంగా కొంత సొమ్ము చెల్లించాల్సి వస్తోంది. ఇతర గ్రామాల నుంచి వచ్చే కూలీలకు రవాణాభత్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది. వీటన్నింటిని కలుపుకుంటే ఇక్కడ కూలీలకు ఒక ఎకరంలో నాటు వేయటానికి దాదాపు రూ.6500కు పైగా ఖర్చవుతుంది.



**ఎకరానికి నాలుగు వేల అయిదు వందలు చెల్లింపు**

బెంగాల్ కూలీలకు మాత్రం ఒక్క ఎకరానికి రూ.నాలుగు వేల అయిదు వందలు మాత్రమే కూలీ చెల్లిస్తున్నారు.వరినారు పీకటం, కట్టలు మోసుకోవడం వంటి అన్ని పనులను వారే ఎలాంటి డిమాండ్ లేకుండా చేస్తున్నారు. బెంగాల్ నుంచి వచ్చిన కూలీలు తమకు భాష రాకపోయినా రైతులు చేసే సైగలతో నాట్లు వేస్తున్నారు.ఐదు అడుగుల చొప్పున పది అడుగుల పొడవుతో ఒక ధారాన్ని ఏర్పాటు చేసి ఇద్దరు కూలీలు 12 తాళ్లతో వరినాటు వేస్తున్నారు.ఈ నాటు విధానం వల్ల రైతులకు వరిలో కలిబాటలు తీసుకొనే పని కూడా తప్పుతుందని.ఆ కూలీ సొమ్ము కూడా మిగులుతుంది.రైతులు పురుగుల మందులు పిచికారి చేసుకోనేందుకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. రోజుకు 15 మంది కూలీలు సరాసరి ఐదు నుంచి ఆరెకరాల నాట్లు వేస్తున్నారు. ప్రతి ఏటా డిసెంబరు ప్రాంతంలో ఇళ్ల నుంచి జిల్లా ప్రాంతంలోని పలు ప్రాంతాలకు వలస వచ్చే బెంగాలీ కూలీలు అక్కడ వరినాట్లు పూర్తవ్వగానే దళారీల సహాయంతో చెన్నూరు మండలం ప్రాంతానికి వచ్చి వరినాట్లు వేస్తున్నారు.ఎకరం నాటుకు రైతులు ఇచ్చే రూ. 4500 లోనే దళారులు కొంత మొత్తాన్ని తమ కమీషన్‌గా తీసుకుంటున్నారు.ఆ కూలీలకు రూ.3700 మాత్రమే ముడుతుందని రైతులు చెపుతున్నారు.బెంగాలీల రాకతో రైతులు ఇక్కడ కూలీల కొరతను కొంతమేర అధిగమిస్తున్నామని చెబుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునీ జిల్లా ప్రాజెక్టు అధికా రీ ప్రవీణ్ సుకుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా పెండ్లిమర్రి మండల పరిధిలోని వెల్లటూరు గ్రామ%శీ%లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ . శ్రీ యస్. ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, ఏపీ. సీ.ఎన్.ఫ్ (ప్రకృతి వ్యవసాయం), వైఎస్ఆర్ వారు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడంలో వివిధ పథకాల ద్వారా ఎంతో కృషి చేస్తున్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపాలని మరియు ప్రకృతి వ్యవసాయం అనాదిగా చేస్తున్న వ్యవసాయమని కానీ రైతులు దాన్ని మరచి ఎక్కువ రసాయనకాల రసాయన పద్ధతులపై ఆధారపడి సాగు చేస్తున్నారని దీనివలన పంట ఖర్చు పెరగడంతో పాటు వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని కావున రైతులు వీలైనంత ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులను పాటించి రసాయనిక ఎరువులను మందులను వాడకం తగ్గించి పర్యావరణ కాలుష్యాన్ని కాపాడవచ్చునన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిర్‌బాషా



కడప ఐటిఐసర్కిల్, మేజర్‌న్యూస్ :రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిర్ బాబు కోరారు. బుధవారం ఆయన మద్దిమడుగు లో ఉన్న. సయ్యద్. షా. బాబా. నూరుఅలీ దర్గాలో ప్రత్యేకమైన ప్రార్ధనలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దర్గా పీఠాధిపతి సయ్యద్ గౌస్ అలీ వి.ఎస్.అమీర్ బాబును సన్మానించారు. అమీర్ బాబు గారు మాట్లాడుతూ ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో కుల,మతాలకు అతీతంగా ఈ దర్గాను దర్శించుకొని ఆ దేవుని ఆశీస్సులు పొందాలని చెప్పి, రాష్ట్రంలోని ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని చెప్పి దర్గాలో ప్రత్యేకమైన పూజలు చేయడం జరిగినది అని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, రాయల్ కరిముల్లా, దర్గా పీఠాధిపతులు, మత పెద్దలు, ముస్లిం, మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఏ.డి.ఈ శ్రీకాంత్ పై చర్యలు తక్షణమే చర్యలు తీసుకోవాలి

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న శ్రీకాంత్‌ను సస్పెండ్ చేయాలి
### మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి

పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల సబ్ డివిజన్ ఆఫీసులో పనిచేయుచున్న ఏ.డి.ఈ శ్రీకాంత్ మీద వచ్చిన అవినీతి ఆరోపణల విచారణ జరిపి అవినీతి తిమింగలం పై చర్యలు తీసుకోవాలని పై అధికారులు శ్రీకాంత్ ను వెంటనే సస్పెండ్ చేయాలని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాంత్ అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలని ఆయన అన్నారు. గత 15 సంవత్సరాల నుండి ఆయన పులివెందుల నియోజకవర్గంలోనే ఉద్యోగం చేస్తున్నాడని పదవీకాలం పూర్తి చేసుకోవాలని చాలా తపన పడుతున్నారు అన్నారు. ఏ ఉద్యోగ అయినా ఐదు సంవత్సరాల కన్నా ఎక్కువ చేయకూడదని రాజకీయ పలుకుబడిని ఉపయోగించి పులివెందుల నియోజకవర్గం లోని వేంపల్లి ,పులివెందులకు మార్పించుకుంటూ ఇక్కడే పబ్బం గడుపుతున్నారన్నారు. సహచర ఉద్యోగులను కూడా లెక్కచేయకుండా తనకు నోటికి వచ్చినట్లు మాట్లాడటం ఆయన నైజం అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగిని భయపెట్టి ఆయన చెప్పు చేతుల కింద ఉండే విధంగా చేసుకున్నారన్నారు. కొంతమంది ఉద్యోగస్తులు శ్రీకాంత్ పై అతను చేస్తున్న అరాచకాలపై తమ వద్దకు వచ్చి బాధను వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాంత్ స్వచ్ఛందంగా ఆయనే బదిలీపై వేరే జిల్లాకు వెళితే బాగుంటుందని లేకపోతే ఆయనను సస్పెండ్ చేయించేంతవరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. ఏడిఈ శ్రీకాంత్ నాకు సంబంధించిన నా స్నేహితులతో నా జోలికి రాకుండా చూడండి అని నాకు



ఫోన్లు చేయిస్తున్నాడని ఆయన అన్నారు. అతను చేసిన అవినీతి పై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొట్టిపాటి రవికుమార్ ను కలిసి అతని అవినీతి గురించి మంత్రికి వివరించడం జరిగిందన్నారు. ఆయ న స్పందించి సీఎండీకి ఫోన్ చేసి చెప్పడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో పాడనిధులలోఅతను చేసిన అవినీతి గురించి బయట పెట్టడమే లక్ష్యమన్నారు. టెండర్లలో అతను ప్రభుత్వం అనుమతి లేకుం డా కొన్ని టవర్లను ముందుగానే నిర్మించడం జరిగిందన్నారు. వేంపల్లి డివిజన్లో కూడా అనుమతులు లేని టవర్లను నిర్మించి ఇప్పుడు వాటి బిల్లులు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఆయన అన్నారు. కానీ శ్రీకాంత్ అధికారము, రాజకీయం, అవినీతి సంపాదనను ఉపయోగించి తనపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో టవర్ పోల్స్ లో అక్రమంగా కోట్ల రూపాయలను సంపాదించడం జరిగిందన్నారు. ఇలాంటి అవినీతి అధికారిని ఇక్కడ ఉంటే ఇంకా అవినీతి జరిగే అవకాశం ఉందని ఇతని వెంటనే వేరే జిల్లాలకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలి : ఏ. ఓ.చెన్నారెడ్డి

వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక నల్లచెరువు పల్లి,చాగలేరు రైతు సేవా కేంద్రలను బుధ వారం ఉదయం వేముల మండల వ్యవ సాయ అధికారి వి. చెన్నారెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.తనిఖీల్లో భాగంగా ముందుగా రైతు సేవాకేంద్రల్లో ఈ కేవైసీ నీ ఆయన పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేముల మం డల వ్యాప్తంగా ఇప్పటివరకు 15814 ఎక రాల్లో ఈ పంట నమోదు పూర్తి అయింది అని,పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఈ కేవైసీ( వేలిముద్ర) చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు.పంట నమోదు తరువాత ఈ కేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా (క్రాఫ్ ఇన్సూరెన్స్)వర్తించే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 5255 మంది రైతులు పంట నమో దు చేయించుకుంటే అందులో 3618 మంది రైతులు మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారు, అని మిగిలిన 1637 మంది రైతులు ఇంకా ఈ కేవైసీ చెపించు కోలేదు అని కావున అట్టి రైతులు వెంటనే రైతు సేవా కేంద్రం నందు ఈ కేవైసీ చేపించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి కోరారు. అలాగే వేముల మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రల్లో యూరియా,పొటాష్, కంప్లెక్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి అని కావున అవసరం అయినా రైతులు ఈ ఎరువులను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లచెరువు పల్లి , చాగలేరు వ్యవసాయ అసిస్టెంట్లు నాగసుధ,లలిత ఉన్నారు.



## దానాలలో నేత్రదానం గొప్పది : వైస్ ప్రిన్సిపల్ గణేష్

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నేత్రదానం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్ మాట్లాడుతూ దానాలన్నింటిలోను మరో ఇద్దరు అంధులకు చూపు ఇచ్చి మరణించిన జీవించేలా చేసే నేత్రదానం ఎంతో గొప్పది వెల కట్టలేనిది అని ఆయన విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. అనంతరం ఈ మధ్య కాలంలో మరణం తరువాత నేత్రదానం చేసిన నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. మరణం తరువాత మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ప్రసాదించి నేత్రదానాన్ని ప్రోత్సహిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నేత్రదానం చేయదలచుకున్న



వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి నాగేంద్రమ్మ, కళాశాల అధ్యాపకురాలు అనిత,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత వారి పల్లి గొల్లపల్లిలో వినాయక నిమజ్జన వేడుకలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ముక్కావారిపల్లి అమృత వారి పల్లి గొల్లపల్లి గ్రామంలో ఘనంగా వినాయక నిమర్జనం వేడుకల నిర్వహించారు ఈ కార్య క్రమంలో వినాయక చవితి లడ్డుని కొమ్మ బ్రదర్స్ 1516 రూపాయలకు వేలంపాటలో కైవసం చేసుకున్నారు డప్పు వాయిద్యాలు బాణ సంచాలో పేలుస్తూ డాన్సులు వేస్తూ ఊరేగింపుగా లడ్డుని కొమ్మ గౌతమ్ రమణ హరీష్ హారతులతో గృహానికి తీసుకువెళ్లారు ఈ కార్య క్రమంలో డాక్టర్ రాజశేఖర్ ఎంపిటిసి విజయ్శ్రీకాంత్ నరసింహులు హేమంత్ గ్రామంలో యువత మహిళలు వృద్ధులు గ్రామపెద్దలు పాల్గొన్నారు

## టపాసుల లైసెన్స్ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోండి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ 2024 సంవత్సరమునకు దీపావళి పండుగ సందర్భంగా టపాసుల కొత్త తాత్కాలిక లైసెన్స్ ఫారం ఎల్ ఈ 5 పొందుట కొరకు ఏ ఈ 5 ఇది త్వరలో ఫారం ఎల్ ఈ 5 లైసెన్స్ పొందినవారు తదుపరి రెన్యూవల్ కోసం ఆర్ఇ1 లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలియజేశారు. ఇందుకోసం 500 రూపాయలు చలానా చెల్లించి అక్టోబర్ 10 లోపు సంబంధిత సబ్ కలెక్టర్ కార్యాలయం నందు దరఖాస్తు అందించాలని ఆయన తెలియజేశారు. అధికారులు సూచించిన ప్రదేశంలోనే టపాసులు అమ్ముకోవాల్సి ఉంటుందని ఇతర ప్రదేశాలలో విక్రయిస్తే సదరు లైసెన్సు రద్దు చేయబడుతుందని, చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని ఆయన ప్రకటన విడుదల చేశారు.

## 15న ఉచిత కంటి వైద్య శిబిరం

రామాపురం మేజర్ న్యూస్ : ఈనెల 15వ తేదీన ఆదివారం రామాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అరవింద కంటి ఆసుపత్రి మధురై శాఖ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి వారి ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం జరుగునని లైన్స్ క్లబ్ రాయచోటి ఆర్గనైజర్ లైన్ అంజనారెడ్డి,శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ లైన్స్ క్లబ్ రాయచోటి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం రామాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆదివారం రోజు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని షుగరు బిపి వ్యాధులు ఉండేవారు సంబంధిత డాక్టర్ల రిపోర్టులు తీసుకొని రావాలని వారు అన్నారు. బాగా పేరొందిన మధురై అరవింద కంటి ఆసుపత్రి శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగిందని ఈ అవకాశాన్ని రామపురం మండలము చుట్టుపక్కల మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కనుల పండుగలా గణేషుడి నిమజ్జనం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారి పల్లి,చౌడేశ్వరి సర్కిల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయ కుడి నిమజ్జోత్సవ కార్యక్రమం బుధవారం కనుల పండుగలా జరిగింది. ముందుగా స్వామి వారి మండపం వద్ద బళ్లారి డ్రమ్స్,మేళతాళాల మధ్య యువత సందడి చేశారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేనేత నాయకులు పురుం సహదేవ, ఆటో యూనియన్ నాయకులు భక్తులు, ప్రజలకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. తొలిదేవుడైన వినాయకుని పూజిస్తే మన కష్టాలు తొలగు తాయని తెలిపారు. అనంతరం పురుంసహదేవ మాట్లాడుతూ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ఆటో డ్రైవర్ల జీవితాలు మరింత మెరుగు పడాలని ఆకాంక్షించారు. రోజు ఆటో నడుపుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న డ్రైవర్లు సొంత నిధులతో విఘ్నేశ్వరుడుని ఏర్పాటు చేసి పూజల నిర్వహించి దైవభక్తిని చాటుకోవడం శుభసూచికమన్నారు. ఆటో యూనియన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

# కేజీబీవీ పాఠశాలలలోకి ఇతరులను అనుమతించరాదు : కలెక్టర్

### ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 ఉండాలి

### విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలోకి బయటి వ్యక్తులను అనుమతించినట్లయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కేజీబీవీ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కేజీబీవీ, ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామ కూరి మాట్లాడుతూ.... కస్తూరిబా గాంధీ బాలి కల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందికి సంబంధించిన కుటుంబ సభ్యులు కాని బయట వ్యక్తులను పాఠశాలలలోకి అనువదించరాదన్నారు. ఈమధ్య లక్కిరెడ్డిపల్లె అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని అలాంటి సంఘటనలు ఎక్కడా పునరావతం కాకుండా కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపల్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో ఎటువంటి సమస్యలు తలెత్తిన ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కేజీబీవీ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లలో విద్యార్థుల అటెండెన్స్ 100ఉండేటట్లు ప్రధాన ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. ఇకనుంచి అటెండెన్స్ తక్కువ ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై తగు చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ప్రతి పాఠశాలలో డ్రాప్స్ ఔట్స్ ఒకరు కూడా ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్లకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని, ఇవ్వకపోతే చర్యలు తప్పవని ప్రతి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగు తుందని హెచ్చరించారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ నదియా దేవి, కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలు కు సత్వరమే పరిష్కారం

### చిట్వేలు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల సర్వసభ్య సమావేశం ఈరోజు జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవశ్రీధర్ హాజరయ్యారు ఎమ్మెల్యే దృష్టికి అనేక సమస్యలు తీసుకురావడం జరిగింది ముఖ్యంగా కొన్ని డిపార్ట్మెంట్లో అధికారులైతే సమావేశానికి కూడా హాజరు కాకపోవడంతో మండల సర్వ సభ్య సమావేశానికి రెవిన్యూ, రోడ్లో భవనాల శాఖ సాగునీటి శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో వారి పైన తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి రెవిన్యూ శాఖకు సంబంధించి సమస్యలు ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు ఎమ్మెల్యే సమక్షంలో ఆ శాఖా సమస్యలపై చర్చకు రాకపోవడంతో సమస్యల పరిష్కారానికి అవకాశం లేకుండా పోయింది ఉద్యానవన శాఖ అధికారులు మాట్లాడుతూ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ గురించి తెలియజేయగా ఎంపీటీసీ నాగార్జున క్రాఫ్ట్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన వివరాలు కచ్చితంగా సచివాలయాలలో ప్రదర్శించాలని రైతులుకు అవగాహన కలుగుతుందని ఆయన తెలియజేయడం జరిగింది ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య వైఖరిని మండల సమావేశంలో సభ్యులుతీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు కోడూరు చిట్వేలకి బస్సు సౌకర్యం ఇబ్బందిగా ఉందని ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా ఇక్కడ కనబడుతుందని అక్కడికి ప్రయాణించాలి అంటే గంట తరపున ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుందని సమావేశంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది చిట్వేల్ ఆర్టీసీ బస్టాండ్ కూడా పూర్తిగా అందుబాటులోకి తీసుకు రాకపోవడంతో వారిపై విమర్శలు ఎక్కువ వచ్చాయి మరుగుదొడ్ల విద్యుత్ సౌకర్యము లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు నేతివారిపల్లె సచివాలయం పూర్తి అయినప్పటికీ ప్రారంభించలేదని సర్పంచ్ సభదృష్టికి తీసుకువచ్చారుఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్ర వైస్ ఎంపీపీ శ్రీనివాసులు రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఎంపీడీవో శివరామిరెడ్డి రాజు గుంట సర్పంచ్ నరసింహ ఎంపీటీసీ నాగార్జున చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ఎల్వి మోహన్ రెడ్డి లారీ సుబ్బరాయుడు కాకర్ల నాగార్జున మల్లెమాలపురం సర్పంచ్ ఈశ్వరయ్య నేతివారిపల్లి సర్పంచ్ గుండయ్య కే ఎస్ అగ్రహారం సర్పంచ్ మార్గోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది

## వైభవంగా భాకరాపేట గణనాథుడు ఊరేగింపు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ భాకరాపేట గ్రామంలో రామాలయం వీధిలో ఏర్పాటు చేసిన గణనాధుని బుధవారం నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది స్వామి వారిని గ్రామంలోని వీధులలో మేళ తాళాలు బృందావనం బాణాసంచాలు పేల్చుతూ ఊరేగింపు నిర్వహించారు ఊరేగింపులో చిన్నా పెద్ద అని తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాలతో చిందులు వేశారు స్వామివారి లడ్డు వేలంపాట వేశారు వేలంపాటను గ్రామ సర్పంచి తుర్రా చిన్నక్క గారి కుమారులు తుర వెంకటసుబ్బయ్య, తుర్ర ప్రతాప్ నాయుడు, వేలం పాటలో 30500కు లడ్డుని దక్కించుకోవడం జరిగింది అనంతరం స్వామివారి విగ్రహాన్ని సిద్ధవటం పెన్నానదిలో నిమజ్జనం చేశారు అనంతరం వచ్చిన భక్తులకుఅన్న ప్రసాదాలు ఏర్పాటు ఏర్పాటు చేసిన విగ్రహ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వేలంలో రూ.3,00,116 లక్షలు పలికిన వినాయక లడ్డు



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : మండలంలోని వెలిగల్లు కస్పాలో బుధవారం వినాయక పండగ సందర్భంగా లడ్డు వేలం పాట గ్రామస్తులు నిర్వహించారు. ఈ వేలం పాటలో వెలిగల్లు టీడీపీ గ్రామ అధ్యక్షులు అడపా రామాంజులు రూ.3,00, 116 లక్షలు హెచ్చు పాట పాడి వినాయక లడ్డును దక్కించుకొన్నారు. అనంతరం వినాయకున్ని వివిధ పురవిధుల్లో మంగళ వాయిద్యా లతో, బాణాసంచా వేడుకలతో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం గావించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం నిత్యావసర సరుకులు సిద్ధం

## ప్యాకింగ్ విధానాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితులకు అండగా నిత్యవసర సరుకులు పంపిణీ సిద్ధం చేస్తున్నారు.బుధవారం చిత్తూరు బస్టాండ్ వద్ద గల టౌన్ హాల్ నందు శరవేగంగా ప్యాకింగ్ పనులు కొనసాగుతున్నాయి.ఈ పనులను ఎమ్మెల్యే షాజహాన్ భాష పర్యవేక్షించారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ వరద బాధితులకు సహాయంగా నిత్యవసర సరుకులు,కూరగాయలు,బియ్యం,వంట సామాగ్రి,రగ్గులు తదితర వస్తువులు పంపిణీ చేయడానికి అవసరమైన సామాగ్రినీ సిద్ధం చేస్తున్నారు.ఈ పనులన్నింటిని ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలసి స్వయంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని గుర్తు చేశారు.ఇందులో భాగంగానే విజయవాడ వరద బాధితులకు తమ వంతు సాయంగా నిత్యవసర సరుకులను కూరగాయలు అవసరమైన వంట సామాగ్రిని అందించడం ద్వారా ఆదుకోవడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ కొండయ్య నాయుడు,తహసిల్దార్ ఖాజాబీ,టిడిపి నాయకులు రాటకొండ గుర్రప్ప నాయుడు, పచ్చిపాల రామకృష్ణ ఆచారి, షంషీర్, నాగూర్ వలి, బాబా, రమణ బెస్త, నాగార్జున బాబు, బాబు నాయుడు,నవీన్ చౌదరి, దుబ్బిగాళ్ల భాస్కర్, బీదం గురునాథ్ యాదవ్, జీవి నాయుడు, విజయమ్మ, పూలకుంట్ల హరిబాబు, బాలు, మంజు పాల్గొన్నారు.

# పెనగలూరు ప్రభుత్వ భూములకు ఆయనే మొగుడా?

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్‌బీ ఆ మండలం పేరు చెప్తే టక్కున గుర్తు వచ్చేది ప్రభుత్వ భూముల కబ్జా. మరి కబ్జాలు చేస్తున్నది భూ బకాసురులైతే అందుకు సహకరిస్తుంది మాత్రం రెవెన్యూ అధికారులే. ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అయితే ప్రస్తుతం కబ్జాలను ఎలాగో ఆపలేని అధికారులు కనీసం తమ రికార్డులలో చోటు చేసుకున్న తప్పిదాలను కూడా సరిచేసుకోలేక 12 సంవత్సరాల నుండి అలాగే వదిలేసిన తీరు చూస్తుంటే మరి పెనగలూరు మండలంలో పనిచేసిన రెవిన్యూ ఉద్యోగులు జీతానికి పనిచేస్తున్నారో లేక ఉచితంగా పని చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంతగా రెవెన్యూ అధికారుల గురించి చర్చించుకోవడం దేనికి అంటే రెవిన్యూ రికార్డులలో పెనగలూరు మండల వ్యాప్తంగా దాదాపు 800 ఎకరాల ప్రభుత్వ భూములకు ఒక ప్రైవేటు వ్యక్తిని మొగుడుగా చూపించడం. మరి ఇది పొరపాటుగా జరిగిందో లేక కావాలని చేశారో తెలియదు కానీ రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం మాత్రం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఉదాహరణకు పెనగలూరు మండలం వెలగచర్ల రెవిన్యూ గ్రామంలో అనేక సర్వే నెంబర్లకు భూమి స్వభావం ప్రభుత్వ భూమీ అని చూపుతూ, పట్టాదారు పేరు మాత్రం ఏడబ్ల్యుడి, అసెస్డ్ వేస్ట్ డ్రై వైఫ్ ఆఫ్ లంకయ్య గారి సుబ్బయ్య అని ఉంటుంది. తిరిగి అనుభవదారు మాత్రం ఏ డబ్ల్యు ల్యాండ్ అని ఉంటుంది. ఇలా వందల ఎకరాలలో లంకయ్య గారి సుబ్బయ్య పేరు ఎలా వచ్చిందో తెలియదు కానీ ఆయన వేస్ట్ డ్రై ల్యాండ్‌కు ఎలా మొగుడు అయ్యాడో తెలియదు కానీ ఆన్లైన్ లో మాత్రం అలాగే దర్శనమిస్తుంది. మరి రికార్డులే ప్రామాణికంగా, దిద్దుబాట్లె ధ్యేయంగా గతంలో పనిచేసిన పెనగలూరు రెవెన్యూ శాఖ అధికారులు మరి సుబ్బయ్యకు ఇంత ప్రభుత్వ భూమిని ఇచ్చి పెళ్లి చేసే సమయంలో మధ్యవర్తిగా ఉన్న ఆ పెళ్లి పెద్ద ఎవరు అంతు బట్టకుండా ఉందని, తమను కూడా ఇలాంటి ప్రభుత్వ భూమికి మొగుడుగా రికార్డులలో ఎక్కిస్తే తాము కూడా బాగుపడతామని పలువురు పెనగలూరు ప్రజలు చలోక్తులు విసురుతున్నారు.

**నిర్లక్ష్యానికి 12 సంవత్సరాలు**

12 సంవత్సరాల క్రితం రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యానికి ఇప్పటికీ తప్పు తెలుసుకోకపోవడం చూస్తుంటే మరి ప్రజలు ఏ నమ్మకంతో రికార్డులను,రెవిన్యూ శాఖను నమ్మి ముందుకు వెళ్తారో అర్థం కాని పరిస్థితి పెనగలూరు మండలంలో ఏర్పడింది. ఒక వ్యక్తి పేరుతో వందలాది ఎకరాలు పట్టాదారు కింద ప్రభుత్వ భూమికి భర్తగా చూపిస్తూ ఉంటే మరి అధికారులు నిద్రమత్తులో ఉన్నారా అనే అనుమానాలు కలగక మానవు. అన్యకాంతం అవుతున్న ప్రభుత్వ భూములను దగ్గరుండి ఇతర వ్యక్తులకు ఆన్లైన్ చేసిన గత రెవెన్యూ అధికారులు తమ నిర్లక్ష్యానికి 12 ఏళ్లుగా ఆన్లైన్లో ఉన్న ఇలాంటి విషయాలను కూడా పట్టించుకోని అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మరి సుబ్బయ్య ఎవరో ఇలా వందల ఎకరాలలో ఆయన పేరు వచ్చేలా ఎలా జరిగింది, ఎందుకు ప్రభుత్వ భూమికి మొగుడుగా ఆయనను ఆన్లైన్ రికార్డులోకి ఎక్కించారు. ఇంతకీ ఆయన పెనగలూరు మండలంలో ఎన్ని వందల ఎకరాలను వివాహం చేసుకున్నాడో తెలియదు కానీ, రెవిన్యూ శాఖకు మాత్రం అల్లుడై రికార్డుల్లో దర్శ నమిస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం, అలసత్వంతో కూడిన చర్యల వలన అనేకమంది అడ్డదారిలో కోర్టుల ద్వారా ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ భూమికి మొగుడు అయిన వ్యక్తి పై విచారణ జరిపి రెవెన్యూ శాఖ పరువు నవ్వుల పాలు కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



Adangal Report

| జిల్లా: Annamayya - అన్నమయ్య | | | | మండలం: PENAGALURU - పెనగలూరు | | | | గ్రామం: VELAGACHERLA - వెలగచెర్ల | | | | Survey No: 679 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే నెం | పూర్తి విస్తీర్ణం | సాగుకు పనికి రాని విస్తీర్ణం | సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం | భూమి స్వభావం | తస్తు (రూ.) | భూమి వివరణ | జల ధారము | ఆయకట్టు విస్తీర్ణం | ఖాతా నెంబరు | పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు) | అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు) | అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) | అనుభవ స్వభావం | రిమార్కులు |
| 1 | 679 | 4.92 | 0.0 | 4.92 | ప్రభుత్వ భూమి | 0.0 | ఎ.డబ్ల్యు | వర్తించనివి | 0.0 | 2.0000603E7 | AWD Assessed Waste Dry (W/O: Lankayagari Subbaiah) | A.W (A.W) | 4.92 | ప్రభుత్వము | |



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2133 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 814-1 | ఎ.డబ్ల్యు | 4.5 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2134 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 815-1 | ఎ.డబ్ల్యు | 4.64 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2135 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 816-1 | ఎ.డబ్ల్యు | 4.5 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2136 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 817-1 | ఎ.డబ్ల్యు | 4.59 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2137 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 818-1 | ఎ.డబ్ల్యు | 2.42 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2138 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 819-1 | ఎ.డబ్ల్యు | 4.59 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2139 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 820 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2140 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 821-2 | ఎ.డబ్ల్యు | 4.2 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2141 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 822 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2142 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 823-1 | ఎ.డబ్ల్యు | 4.79 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2143 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 824 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2144 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 825-1 | ఎ.డబ్ల్యు | 4.79 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2145 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 826 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2146 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 827-2 | ఎ.డబ్ల్యు | 4.44 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2147 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 828 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2148 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 829 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2149 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 830-2 | ఎ.డబ్ల్యు | 4.44 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2150 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 831 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2151 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 832-2 | ఎ.డబ్ల్యు | 4.79 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2152 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 833 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2153 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 834-2 | ఎ.డబ్ల్యు | 4.79 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |
| 2154 | AWD Assessed Waste Dry | W/O: Lankayagari Subbaiah | 2.0000603E7 | 835 | ఎ.డబ్ల్యు | 4.94 | ప్రభుత్వ భూమి | Apr 10 2012 |

**అసైన్ వేస్ట్ డ్రై ల్యాండ్ వైఫ్ ఆఫ్ లంకయ్య గారి సుబ్బయ్య**

చరిత్రలో ఎక్కడా లేనివిధంగా కాలర్ ఎగరేసి మరి చెప్పుకునే అదృష్టం పెనగలూరు మండలంలోని లంకయ్య గారి సుబ్బయ్య అని వ్యక్తికి దక్కింది. దాదాపు వందల ఎకరాలకు ఆయన్ని మొగుడుగా చూపుతూ ఆన్లైన్ రికార్డులు దర్శనమిస్తుండడంతో ఇంతకీ ఈయన ఎవరా అని మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.గతంలో అనేక ప్రభుత్వ భూములను కూడా ఇతర వ్యక్తులకు ఆన్లైన్ చేసి అప్పగించిన ఘనత రెవెన్యూ శాఖ ఉండటంతో, ఈయనను కూడా అలాగే చేసి ఉంటారులే అని ప్రజలు చర్చించుకున్నారు. కానీ గతంలో పనిచేసిన చాలామంది అధికారులు కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూములకు ప్రైవేటు వ్యక్తులను పట్టాదారుగానో, అనుభవదారుగానో రికార్డుల్లో ఎక్కించి ఉండవచ్చు కానీ ఇక్కడ మాత్రం ప్రభుత్వ భూమికి సుబ్బయ్యను మొగుడుగా చూపించడం హాస్యాస్పదంగా మారింది. 12 ఏళ్ల క్రితం ఆన్లైన్ ఎక్కించేటప్పుడు చేసిన పొరపాటు అనుకున్నా ,మరి 12 ఏళ్ల నుండి ఇంతమంది తహసిల్దార్లు ఈ మండలంలో పనిచేసినా ఈ పొరపాటును ఎందుకు గుర్తించలేదో అంతు పట్టని విషయంగా మారింది. మరి వారు బిజీగా ఉండి పట్టించుకోలేదో లేక ఇవన్నీ మనకెందుకులే ప్రభుత్వ భూములు ఎలా పోతే మనకెందుకు, ఎవరి పేరు ఉంటే మనకెందుకు అని వదిలేసారో తెలియదు కానీ పెనగలూరు మండల రెవెన్యూ అధికారులు మాత్రం చరిత్రలో ఎన్నడు లేని విధంగా మాత్రం ప్రభుత్వ భూమికి మొగుడును ప్రకటించి రికార్డు సృష్టించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే ప్రజల వద్ద రెవిన్యూ శాఖ చర్యలు నవ్వులు పాలు కాకుండా కాపాడుకునే అవకాశం ఉందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

# పాత దినపత్రికల కొనుగోలుకు ఆహ్వానం

కడప, మేజర్‌న్యూస్ : సమాచా రశాఖ కార్యాలయంలో నిల్వ ఉన్న పాత దినపత్రికల (న్యూస్ పేపర్స్) కొనుగోలుకు ఆశక్తి గల వాళ్ళు ఈ నెల 17వ తేదీ లోపు సీల్డ్ కొటేషన్స్ సమర్పించాలని జిల్లా సమా చార, పౌర సంబంధాల అధికారి పి. వేణు గోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-4-2020 నుండి 29-2-2024 సంవ త్సరం వరకు తెలుగు, ఇంగ్లీష్ దిన, వార, మాస పత్రికలను బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. అత్యధిక ధరకు కొటేషన్ సమర్పించిన వారికి తేది. 18-09-2024 (బుధ వారం)న ఉదయం 11.00 గంటలకు స్థానిక కలెక్టరేట్లోని ఓ - బ్లాకులోని సమాచార, పౌర సంబంధాల శాఖ, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఆవరణలో పాత దినపత్రికలను ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆస క్తిగల వారు ఈ వేలంలో పాల్గొనాలన్నారు. వేలం నిర్వహణలో తుది నిర్ణయం సమాచార శాఖ అధికారులదే అన్నారు. ఈ వేలానికి సం బంధించి మరింత సమాచారం కోసం 91 21215360, 9121215310, ఫోన్ నెం బర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

# వరద బాధితులకు విజయభారతి విద్యార్థుల బాసట

## - ఎమ్మెల్యేకు రూ.50 వేలు నగదు అందజేత



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారీ వర్షాల ధాటికి సంభవించిన వరదల కారణంగా విజయవాడలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు మదనపల్లి పట్టణంలోని విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అండగా నిలిచారు.తాము దాచుకున్న ప్యాకెట్ మనీ రూ.50 వేలు పోగు చేసి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్యాకెట్ మనీ ఖర్చు చేసుకోకుండా సేవా దృక్పథంతో అందజేయడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు.విద్యార్థులను,ప్రిన్సిపాల్ ను ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందించారు.ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వినాయక మండపాలని సందర్శించిన బత్యాల



చిట్వేల్ ,మేజర్ న్యూస్ వినాయక చవితి వేడుకలలో భాగంగా బుధవారం రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ టౌన్‌లోని కుమ్మర సత్తెమ్మ వీధులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్ని సందర్శించి స్వామివారిని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానికులు బత్యాల గారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక విగ్రహం నిమజ్జనం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలో ఆకుల వీధిలో వినాయక నిమజ్జనం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం అనంతరం వేలం పాట నిర్వహించగా మున్నెమ్మగారి సూరి 2లక్షల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. నిర్వాహకులు వారి దంపతుల వెంట బాణాసంచా పేలుస్తూ ఊరేగింపుగా వెళారు. నిమజ్జంలో నిర్వాహకులు చెక్కభజన, కోలాటం నిర్వహించారు. వినాయకుని విగ్రహం చవితి రోజు నుండి 5వ రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం రోజున పట్టణంలో ఊరేగింపుగా కుందూనదిలో నిమజ్జనం చేశారు.

# కౌన్సిలింగ్ జాబితాలో మెడికల్ కళాశాల పేరు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**పులివెందుల ప్రాంత ప్రజలకు మెరుగైన విద్య వైద్యం ఉపాధి కల్పించే వైద్య కళాశాలకు అనుమతులు మంజూరు చేయాలి**

**భేద భావజాలన,పక్ష పాత వైఖరి విడనాడలి**

**పులివెందుల ఆర్డీవోకి వినతి పత్రం అందించిన చైర్మన్ వైకాపా శ్రేణులు**

పులివెందుల అర్బన్,మేజర్‌న్యూస్ : పులివెందుల ప్రాంత ప్రజలను , విద్యార్థులను కళాశాల సిబ్బంది ని భవిష్యత్ ను దృష్టి లో పెట్టుకొని జరగబోయే మూడవ విడత కౌన్సెలింగ్ జాబితాలో అయిన మెడికల్ కళాశాల పేరు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకొని పులివెందుల ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం, ఉపాధి కల్పించే కీలకమైన వైద్య కళాశాలకు అన్ని అనుమతులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరుతూ బుధవారం పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైకాపా శ్రేణులు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వెంకటేశ్వర్లు కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ కొన్ని దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న పులివెందుల ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే ఏకైక లక్ష్యం తో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్, బెంగళూర్,కర్నూలు, తిరుపతి వంటి నగరాలకు వెళ్లకుండా, దాదాపు వందల కోట్లతో వైఎస్సార్ మెడికల్ కళాశాలను అత్యంత సుందరంగా నిర్మించడం జరిగింది. అదేవిధంగా వైద్య విద్యా ప్రవేశాలకు అనుగుణంగా, భోధన బోధనేతర సిబ్బందిని కూడా నియమించి దాదాపు ఈ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి అనుగుణంగా సిద్ధం చేయడం జరిగింది.దురదృష్ట వశాత్తూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం జరిగింది. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ 150 సీట్ల వైద్య విద్యా అనుమతుల కోసం జాతీయ వైద్య విద్యా మండలి వారిని కోరగా వైద్య విద్యా మండలి వారు ప్రవేశాలకు అనుమతులు ఇవ్వడానికి కళా



శాలను తనిఖీ చేయడం సరిపడా సిబ్బంది లేరనే సాకుతో 50 సీట్లతో మొదటి సంవత్సర ప్రవేశాలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే అండర్ టేకింగ్ లెటర్ ఆధారంగా అనుమతులు మంజూరు చేస్తాం అని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం పులివెందుల ప్రాంతం పై కక్ష్య పూరిత వైఖరి అవలంభించి జాతీయ వైద్య విద్యా మండలి వారికి ఇవ్వాల్సిన అండర్ టేకింగ్ లెటర్ ఇవ్వకపోగా, ఈ కళాశాల కు ఇవ్వాలనే భావన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో చేయడం తో మొదటి రెండవ విడత కౌన్సెలింగ్ జాబితాలో కూడా పులివెందుల కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరం ప్రభుత్వ పక్ష పాత వైఖరి వలన పులివెందుల వైద్య కళాశాల భవితవ్యం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులి వెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి జెసిఎస్ ఇం చార్జ పార్నపల్లి కిషోర్, కోఆప్షన్ చంద్రమౌళి. మధు, మస్తాన్ కొండయ్య ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కార్యకర్తలకు నిజం చెప్పాలి

## కడప జిల్లా కార్యదర్శి టిడిపి పూజారి వీరభద్ర రెడ్డి

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: ప్రజలకు అన్నీ చేసింటే 11 సీట్లు ఎందుకు వస్తాయో చెప్పాలి, రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును ఆయన ఒప్పుకోక, ప్రజలను తప్పుపడుతున్నారు. మల్ల మందే వస్తాది అని. వైకాపా పార్టీ ఇక రాదు అని చెప్పాలి, ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతమందికి ప్రతి అవినీతిలో కూరుకుబడి ఉన్నారని పూజారి వీరభద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ పులివెందులలో ఒక ఐదు మంది కౌన్సిలర్లు గత 10 సంవత్సరాల క్రితం ఎన్ని ఆస్తులు ఉన్నాయి ఇప్పుడు ఎన్ని ఉన్నాయో ప్రజలకు నిజాలు చెప్పండి. మార్కెట్ యార్డ్‌లో జరిగిన కబ్జాలు గాని రంగనాయకులు స్వామి దేవుని మాన్యం కబ్జాగాని వైఎస్ చిన్నకొండ రెడ్డి కాలనీలో ప్లాట్లు వేసి అమ్ముకున్న కౌన్సిలర్ గాని చెత్త వాహనాలలో అవినీతి గాని ఇవన్నీ కూడా ప్రజలకు ఎంపీ అవినాష్ రెడ్డి నిజం చెప్పాలి ఎందుకు ఓడిపోయినాము అంటే కార్యకర్తలు కౌన్సిలర్లు చేసిన అవినీతి వల్లనే ఓడిపోయినము అని చెప్పాలి. మరీ ముఖ్యంగా పులివెందుల ప్రజలకు నడిబొడ్డున ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ మారుస్తున్న వాల్లు ఒక నెల ముందు సూచన బోర్డు వేసి ఈ హాస్పిటల్ ఇంకొక చోటికి మారుతుంది అక్కడికి రండి అనడం కానీ ఎంపి అవినాష్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి, పులివెందుల మున్సిపాలిటీ ఇన్చార్జ్ వైయస్.మనోహర్ రెడ్డి గాని ఒక బోర్డ్ వేసింది లేదు. అక్కడికి వచ్చే పేషెంట్లకు మాత్రం వసతులు కూడా కల్పించలేదు మీరే 30సంవత్సరాల నుంచి పులివెందులకు నాయకులు. చంద్రబాబు నాయుడు ని ఎన్నుకున్నారు. అంటే ఆయన పాలన ప్రజలు అమరావతికి అవసరం కాబట్టే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు నాయుడుకు ఓటే శారు. పులివెందులలో అప్పుడే మీరు మొదలుపెట్టారు మన ప్రభుత్వం కాదు మన ప్రభుత్వం కాదు అని, ఏం నిన్నటిదాకా మీరు ప్రభుత్వం ఉన్నప్పుడు మీ ౦౦ చేశారు మీ కొంతమంది మీ పాలన లో మున్సిపాలిటీ పరిధిలో ఏ అధికారైన అడ్డు పెట్టుకొని ఎన్ని అవినీతిలు చేశారో అవన్నీ మీరే ఎంక్వైరీ వెయ్యాలి. ఎంపీ ఇప్పుడైనా ఊరు తిరగాలి పులివెందులలో ఎక్కడెక్కడ రోడ్లు కూడా



లేకుండా ఎం దుకు ఆక్రమించుకున్నారో మీ కార్యకర్తలకు మీరే చెప్పండి. ఎంపీ మీ కు మీ నాయకుల మీద నమ్మకం ఉంటే నిజ నిదాన కమిటీ వేసి పులి వెందుల మున్సిపాలిటీలో ఎంత అభివృద్ధి జరిగిందో ఒక్కసారి కార్యక ర్తలకు చెప్పండి. ఇప్పటికైనా కొన్ని నిజాలు చెప్పండి ఎందుకు ఓడిపోయినాము అంటే ప్రజలకు మేలు చేయకనే ఓడిపోయినాము మనకు 11 సీట్లు వచ్చినాయి అని. ఇకనైనా ప్రజల్లో తిరగండి. వస్తారని ఆశి స్తున్నాం. చంద్రబాబు నాయుడు పాలన ప్రజలు ఏమైతే నమ్మకం పెట్టు కున్నారో ఒకే రాజధాని అదే అమరావతి , పోలవరం కూడా పూర్తి చేసి ప్రజలు ఏదైతే మాకు ఇచ్చారో అవన్నీ నెరవేర్చేందుకే మేము సిద్ధంగా ఉన్నాము. మీరు ఎప్పుడైనా ఇవి చర్చించడానికి ఎంపీ అవినాష్ రెడ్డి సిద్ధమైతే చెప్పండి. మేము కూడా సిద్ధమే అని టిడిపి కడప జిల్లా పూజారి వీరభద్ర రెడ్డి తెలిపారు.

# సూరిని పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్ : వైకాపా సీనియర్ కార్యకర్త సూరి కాలు ఇన్ఫెక్షన్ అయి స్థానిక గంగిరెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా పరామ ర్శించిన మున్సిపల్ ఇంచార్జి వై.ఎస్.మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్, వేముల జెడ్పిటీసి బయపరెడ్డి, టౌన్ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కె ట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, నాయకులు కోళ్ల భాస్కర్. తదితరులు కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ మనో హర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం మెరు గుపరుచుకోవాలని,ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అపరిచితులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వద్దు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: నకిలీ లోన్ యాప్ లను మొబైల్ లో ఇన్స్టాల్ చేయకండి అపరిచితులకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వకండి అని క్రైమ్ ఇన్ స్పెక్టర్ మధుమల్లేశ్వర్ రెడ్డి అన్నారు. కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లెస్వర్ రెడ్డి వారి అధ్యక్షతన సమావేశం జరిగింది. కడప నందు కల్నల్ %-% సూర్య నారాయణ మూర్తి సహకారంతో సైబర్ క్రైమ్ అవగాహన మరియు నివారణ భాగంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లెస్వర్ రెడ్డి, ఎస్.తాజుద్దీన్ లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచ మొత్తం సైబర్ క్రైమ్ రూపంలోనే ఎక్కువ మోసాలు జరుగుతున్నవి. ఎక్కువగా మహిళలను టార్గెట్ చేసి మోసాలు చేస్తున్నారు. సైబర్ మోసాలు వల్ల మోసపోయిన బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియకుండా మదనపడుతూ, మానసికంగా నలిగిపోతూ, ఆత్మహత్యా ప్రయత్నము కూడా చేస్తున్నారన్నారు. ఈకెవైసి ఆధార్ అప్డేట్, బ్యాంకు నుండి కాల్ చేస్తున్నామని చెప్పి కాల్ చేసే అపరిచితులకు దయచేసి ఓటిపి ని చెప్పకూడదు. బ్యాంకు వారు ఎప్పుడు కూడా అటువంటి కాల్స్, మెసేజెస్ చేయరన్నారు. ఇలాంటి సమయంలో ఇంకిత జ్ఞానం తో అలోచించి నివారించాలన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంకు అధికారులను, టెలికాం ఆపరేటర్ అధికారులను ఆహ్వానించి వారిని కూడా భాగస్వాములను చేస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ బ్యాక్ డోర్ ద్వారా ఉద్యోగం అంటూ నకిలీ వెబ్ సైట్లు లేదా మరే ఇతర వెబ్ సైట్ అంటూ వచ్చే ఫోన్ కాల్స్, ఇమెయిల్స్‌కు రిప్లై ఇవ్వరాదు. అందమైన అమ్మాయిల/ అబ్బాయిల ఫోటో పేస్ బుక్ వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారం లో పరిచయమయిన వారు చేసే వీడియో కాల్ ను నమ్మవద్దన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తర్ఫీదు చేసినప్పుడే సైబర్ నేరాలను నివారించగలుగుతామన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా స్వయంగా వెబ్ సైట్ లో వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ వారు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేస్తున్నారని అన్నారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ నేటి తరం చిన్న పిల్లల నుండి పెద్దల వరకు సైబర్ నేరాలపై సరైన అవగాహన లోపం కారణంగా సులభంగా సైబర్ నేరగాళ్ల చేత మోసపోతున్నారని, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై ఇప్పటికే కడప జిల్లా వ్యాప్తంగా సుమారు 20 అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగింది. ఈజీ మనీ కి అలవాటు పడిన కొంత మంది సైబర్ నిపుణులు ఈ సైబర్ నేరాలను చేస్తూ అమాయక ప్రజలను దోపిడీ చేస్తున్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తన వంతు ప్రేరణగా కడప జిల్లా ఎస్పీ .హర్షవర్ధన్ రాజు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లెస్వర్ రెడ్డి, తాజుద్దీన్, రెడ్డప్ప సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐటియు నుంచి ఏఐటీయూసీ లోకి చేరిన మున్సిపల్ కార్మికులు

జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ నందు పనిచేయుచున్న సిఐటియు యూనియన్ పారిశుధ్య కార్మికులు స్థానిక నాయకులు గంగాధర్ ప్రతాప్ రాజేష్ యాకోబ్ ఆధ్వర్యంలో దాదాపు 40 మంది ఏఐటీయూసీలోకి వచ్చి




చేరారు. వీరిని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు స్థానిక ఏఐటీయూసీ నాయకులు మిడుతూరు ప్రసాదు లక్ష్మీనారాయణలు ఆహ్వానించి సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ స్థానిక జమ్మ లమడుగు మున్సిపాలిటీలో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు పండుగ జాతీయ సెలవు దినాలు మహిళలకు ఐదు ప్రత్యేక సెలవు దినాలు అందివ్వకపోవడం ప్రభుత్వ ఉత్తర్వులను ఖా తరు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల పిఫ్ లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. దుమ్మూ ధూళిలో,మురుగు కాలువల శుభ్రంలో నిరంతరం శ్రమించే శ్రామికుల పట్ల వివక్షత సరైంది కాదన్నారు. అనంతరం జమ్మలమడుగు నూతన సమితి గౌరవ అధ్యక్షులుగా లక్ష్మి నారాయణ, అధ్యక్షులుగా మిదు తురు ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంగాధర్,ఉపాధ్యక్షులుగా దేవదాస్, మురళి,కార్యదర్శిగా ప్రతాప్, సహాయ కార్యదర్శి గా యాకోబు,ప్రభావతి,కోశాధికారి రాజేష్, సమితి సభ్యులుగా శేఖర్,వినోద్, జయపాల్, గ్రేసమ్మ,సరళ సి ఓబులేసు తదితరులను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రాంప్రసాద్ జయన్న నాగేంద్ర భాష, మీదుతూరు ప్రసాద్ ఏఐటియుసి ఉపాధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు.

# పోష విలువలు ఆరోగ్యానికి తప్పనిసరి: సిడిపిఓ రాజేశ్వరి

జమ్మలమడుగు రూరల్, మెజర్న్యూస్: ఎత్తపు వారి కాలనీ, జమ్మలమడుగు, వైఎస్ఆర్ జిల్లా, సంపోషణ ప్రోగ్రామ్‌లో భాగంగా, అంగన్వాడీ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జమ్మలమడుగు సిడిపిఓ రాజేశ్వరి పత్రిక ముఖంగా తెలియజేశారు, అందులో గర్భిణీలు, పాలిచ్చే తల్లులను కార్యక్రమానికి ఆహ్వానించిహాజరైన వారందరికీ అవగాహన కల్పించబడింది మరియు పోషకాహారపు ఆహారాల ప్రదర్శన కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో, సీడీపీఓ రాజేశ్వరి దేవి గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులకు 100% .పోషక ఆహారంలిలి అందించడం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు, ఇది మాతృ మరియు శిశు ఆరోగ్యానికి కీలక అంశం. గర్భధారణ మరియు పాలిచ్చే సమయాల్లో శారీరక అవసరాల పెరుగుదల కోసం అదనపు ఆహారం అవసరమవుతుంది, ఇది తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందించడానికి తోడ్పడుతుంది గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లుల కోసం అదనపు పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.గర్భధారణ – గర్భిణీలు ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ మరియు ఇతర విటమిన్లు మరియు ఖనిజాల యొక్క అధిక స్థాయిలను అవసరం పడతారు, ఇది పెరుగుతున్న శిశువును మద్దతు ఇస్తుంది, వారి స్వంత ఆరోగ్యాన్ని నిలుపుకోవడానికి సహాయపడుతుంది. పోషకాహారం లోపాలు, అనీమియా, ముందస్తు ప్రసవం, తక్కువ బరువు వంటి సమస్యలను నివారించడానికి అదనపు ఆహారం అవసరం. గర్భధారణ చివరి దశలలో శిశువు వేగంగా ఎదుగుతున్నప్పుడు, పోషక ఆహారం చాలా ముఖ్యమైనది. ఇది శిశువు ఎముకలు, కండరాలు మరియు అవయవాల అభివృద్ధికి తోడ్పడుతుంది. పాలిచ్చే తల్లులు బ్రెస్ట్ మిల్క్ ఉత్పత్తి కోసం అదనపు క్యాలరీలు మరియు పోషకాలు అవసరం. తల్లులు రోజుకు 500 అదనపు క్యాలరీలు ఖర్చు చేస్తారు, కాబట్టి వారిని పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందించడం ద్వారా తల్లి మరియు శిశువుకు అవసరమైన పోషకాలు అందిస్తాయి. ఈ సమయంలో సరైన ఆహారం



తల్లుల్లో ప్రసవాంతర బలహీనత, అలసట వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది మరియు తల్లి పాలలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం అవసరమైన పోషకాలు లభించడానికి తోడ్పడుతుంది. ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా అందజేయబడే అదనపు పోషక ఆహారం: పాలు మరియు పాల ఉత్పత్తులు: పాల ఉత్పత్తులు గర్భిణీ మరియు పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమైన క్యాల్షియం మరియు ప్రోటీన్ అందిస్తాయి. గుడ్లు మరియు ప్రోటీన్–సంపన్నమైన ఆహారాలుగుడ్లు, పప్పులు మరియు ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాలు తల్లి మరియు శిశువు కోసం ఆరోగ్యకరమైన పెరుగుదలకు సహాయపడతాయి. అదనపు పోషకాహారంలో ముఖ్యమైన పోషకాలు: ప్రోటీన్: శిశువు ఎదుగుదలకు మరియు తల్లి శారీరక పనితీరుకు అవసరం. గుడ్లు, పప్పులు, పాలు మరియు మాంసం వంటి ఆహారాలు అందులో ఉంటాయి. కార్యక్రమంలో ఆశావహ బ్లాక్ ఫెలో శ్రీకాంత్, సూపర్వైజర్ గౌసియా, అంగన్వాడీ కార్యకర్తలు సి. రామ లక్ష్మి, సుబ్బా లక్ష్మి, ఎస్. గంగాదేవి, మాధవి, ముంతాజ్, మహిళా పోలీసు నాగలక్ష్మి మరియు వినోలియా, మరియు ఏఎన్ ఎం హన్నమ్మ మరియు సావిత్రి చురుకుగా పాల్గొన్నారు.

# పార్నపల్లిలో పోషన్ అభియాన్ మసావుచ్చావ్ కార్యక్రమం



లింగాల, మేజర్న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో బుధవారం అంగన్వాడి సెంటర్స్ నందు పోషన్ అభియాన్ మసావుచ్చావ్ కార్యక్రమం నిర్వహించారు. లింగాల పి హెచ్ సూపర్వైజర్ కుసుమ కుమారి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వరకు ప్రతి సచివాలయం లోను, మండలం లోని అంగన్వాడీ సెంటర్స్ నందు జరుగుతుందని అధికారులు నిర్ణయించారన్నారు. ప్రతి గర్భిణీ, మరియు డెలివరీ అయిన మహిళలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అలాంటి పౌష్టికాహారాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారం తీసుకోవాలని ఆమెఅన్నారు. అలాగే పౌష్టిక ఆహారం వలన కలిగే లాభాలు, ఏ ఏ ఆహారం తుకోవాలి అను వాటిని గూర్చి ఆమె తెలియచేసారు. పార్నపల్లి అంగన్వాడి సెంటర్ 2 లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పి హెచ్ ఎన్ అంగన్వాడి వర్కర్స్ మరియు ఆశా వర్కర్స్ మరియు గర్భిణీ స్త్రీలు పాలు ఇచ్చు తల్లులు, గ్రామస్థులు పాలుగోన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మానవ హక్కుల పై అవగాహన సదస్సులు

## గ్రా 4వ వార్షికోత్సవ వేడుకలు

## గ్రా జాతీయ చైర్మన్ కాసల కోనయ్య



కడప మేజర్ న్యూస్ : ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) 4వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం కడప జిల్లా గ్రా కార్యాలయంలో జిల్లా చైర్మన్ పోతురాజు లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (గ్రా) వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ కాసల కోనయ్య పాల్గొన్నారు, గ్రా సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసినా జాతీయ చైర్మన్, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ కాసల కోనయ్య మాట్లాడుతూ నేటితో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) 4 సంవత్సరాలు పూర్తి చేసుకుని 5వ సంవత్సరంలో అడుగు పెడుతున్నామన్నారు, గ్రా ఆధ్వర్యంలో మనదేశంలోనే కాకుండా ప్రపంచంలోను మన సభ్యులు ఎన్నో విధాలుగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ మానవుడు తన హక్కులు తెలుసుకొని జీవించాలని తెలపడం జరిగిందన్నారు, ఇప్పటినుంచి మరింత సదస్సులు ఏర్పాటు చేస్తూ మానవ హక్కుల పై అవగాహన తెలుపుతామన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా వెళ్లి మానవ హక్కుల పై అవగాహన తెలుపుతామన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ పాశం రవికుమార్, రాయలసీమ రీజినల్ మీడియా చైర్మన్ జి రాఘవ, రాయలసీమ వర్కింగ్ చైర్మన్ రామకృష్ణ, రాయలసీమ కోఆర్డినేటర్ సుబ్బరామయ్య, జిల్లా మహిళా విభాగ చైర్ పర్సన్ శిల్పారెడ్డి, జిల్లా మైనారిటీ విభాగ చైర్మన్ జాకీర్, జిల్లా మైనార్టీ విభాగ వైస్ చైర్మన్ గౌస్, కడప సిటీ చైర్మన్ ఇర్షాద్, కమలాపురం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మర్రి చెన్నకేశవులు గ్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# గండికోట లోగో డిజైన్, టాగ్ లైన్ రూపకల్పన పోటీలకు ఆహ్వానం

## గండికోట అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




కడప, మేజర్ న్యూస్ : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27న గండికోట పర్యాటక కేంద్రంలో నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి.. లోగో డిజైన్, టాగ్ లైన్ రూపకల్పన పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి గండికోట అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. గండికోట యొక్క వారసత్వం మరియు సంస్కృతి ప్రతిబింబించే విధముగా ప్రత్యేకమైన, సృజనాత్మకమైన లోగో %ఢ% ట్యాగ్‌లైన్‌ను రూపొందించేందుకు.. దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ లోగోకు ?25,000/– మరియు ఆంగ్లంలో అత్యంత ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్ తయారు చేసినందుకు ?15,000/– నగదు బహుమతిని ప్రకటించడం జరిగిందన్నారు. అభ్యర్థులు తమ పేరు, మొబైల్ నెంబర్‌తో ఎంట్రీలను ఈ మెయిల్ ఐడి visitgandikota@gmail.com కు 22 సెప్టెంబర్ 2024 సాయంత్రం 5:00 గంటలలోగా పంపుకోవాలన్నారు. గండికోట పర్యాటకానికి సంబంధించి అదనపు సమాచారం కోసం.. Instagram, Twitter, and Facebook – Visit Gandikota పేజీలను విజిట్ చేసి ఫాలో అవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా గండికోట పర్యటక కేంద్రంలో అన్ని రకాల కనీస, మౌలిక సదుపాయలను కల్పించాలని అభివృద్ధి కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పర్యాటకం అనేది.. ప్రజలకు వినోదం ప్రభుత్వానికి ఆదాయాన్ని ఇచ్చే వనరుగా ఉపయోగపడాలన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం.. నిర్దిష్టమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పర్యాటకుల భద్రత, సౌకర్యార్థంతో పాటు.. గండికోట పర్యాటక ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పోలీసు భద్రతలో భాగంగా 24/7 అందుబాటులో ఉన్న ఒక ఔట్ పోస్టు నిర్వహణలో ఉందన్నారు. పోలీసు, రెవెన్యూ, టూరిజం శాఖల సమన్వయంతో.. పర్యాటక కేంద్రంలో పర్యాటకులకు సంతృప్తి కరమైన ఏర్పాట్లను సమకూర్చాలన్నారు. సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు, వాహనాలకు ఒక నిర్దిష్ట ఎంట్రీ ఫీజును నిర్ణయించాలన్నారు. పర్యాటక కేంద్రం పరిధిలో పర్యాటకులకు విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, షెల్టర్లు తదితర కనీస సదుపాయాలైన కల్పించాలన్నారు. ఆర్కియాలజీ, మైన్స్ శాఖల ఆధ్వర్యంలో గండికోట గార్జ్ కు సంబందించిన జియోలాజికల్ ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పిల్లలకు వినోదాన్ని అందించేందుకు గండికోట పరిసరాల్లో ప్లే జోన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే.. గండికోట మాస్క్ పరిసరాల్లో హార్స్ రైడింగ్ రూట్, సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా కండికోటకు అతి సమీపంలో ఉన్న మైలవరం రిజర్వాయర్, అందులోని బోటింగ్ పాయింట్ తోపాటు ఆర్కియాలజీ మ్యూజియం, నగరవనం, సాహస క్రీడలు మొదలైన వినోద విహార కార్యక్రమాలను పర్యాటకులు ఆస్వాదించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా టూరిజం ఆఫీసర్ రాంకుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, గండికోట గ్రామ పంచాయతీ ప్రజలు, టూరిజం అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఇంటాక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజదాని వరద బాధితులను ఆదుకుందాం సిపిఐ విరాళాల సేకరణ

కలసపాడు,మేజర్న్యూస్: విజయవాడ వరదబాధితులకు సహాయం చేయండని కష్టా ల్లో ఉన్న వాళ్ళని ఆదుకోవాలని భారత క మ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పిలుపులో భాగంగా కలసపాడు సిపిఐ మండల సమితి నాయ కులు దుకాణాల దగ్గర గవర్నమెంట్ ఆఫీ సుల దగ్గర విరాళాలు సేకరించడం జరిగిన ది. ఇందులో కలసపాడు సిపిఐ మండల సెక్రెటరీ గుడిమే సునీల్ కుమార్ సహాయ సెక్రటరీ నారాయణ.డిహెచ్పిఎస్ నాయకులు ఎస్ చిన్నప్ప ఇన్సాఫ్ కమిటీ అహమద్ భాష తదితరులు పాల్గొనడం జరిగినది.ప్రతి బాధి త కుటుంబాలకు చేతనైన సహాయం అందిం చాలని లక్ష్యంతో ముందుకు వచ్చి ప్రతి ఒక్క రూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్, సహాయ కార్యదర్శి నారాయణ, డీ హెచ్‌పీయస్ నాయకులు చిన్నప్ప, ఇన్సాప్ క మిటీ అహమద్ బాషా తదితరులు పాల్గొన్నారు.